7th ANNIVERSARY CELEBRATIONS
7th ANNIVERSARY

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

DOWNLOAD APP
విశ్వంవాయిస్
DOWNLOAD
విశ్వంవాయిస్ మొబైల్ యాప్
ముఖ్య విశేషాలు:
* దేశంలోని 26 ప్రముఖ పట్టణాల వార్తా విశేషాలు
* జ్యోతిష్య సంబంధ వివరాలు మరియు షాపింగ్
* బ్రేకింగ్ న్యూస్ అలర్ట్
* వార్తలు, బిజినెస్, సినిమాలు, క్రీడలు, లైఫ్ స్టైల్,
* ఇ-మెయిల్ , ట్విట్టర్, ఫేస్ బుక్ ద్వారా షేర్ చేసుకునే సౌకర్యం
www.viswamvoice.com/download

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 296 అమలాపురం ఎడిటర్ కె. సునీల్‌కుమార్ శుక్రవారం 14 జూన్ 2024 పేజీల : 12 వెల : 2/-

## విద్యా వ్యాపారంలో ప్రైవేట్ స్కూళ్లు!





**ఒంగోలు, విశ్వంవాయిస్ న్యూస్ :** విద్య ఎంతో పవిత్రమైనది . దాన్ని వ్యాపార వ్యాపార దూరంలో చూడకూడదనేది ఒకప్పటి మాట . ఇప్పుడు అది పక్క వ్యాపారంగా మారిపోయినది . వ్యాపార దృక్పథం లేకపోతే ప్రైవేట్ స్కూలు ఏ విధంగా అభివృద్ధి చెందుతాయనేది ప్రైవేటు విద్యను సమర్థించే వారు చెప్పే మాట . అంతేకాదు లాభాలు పెరిగే కొద్దీ అది మరింత విద్యను అందజేస్తాయనేది వారి వాదన నేటి తరం తల్లిదండ్రులకు ప్రధానంగా వారి పిల్లలకు నాణ్యమైన విద్యలకు కోరుకుంటున్నారు అనేది వాస్తవం పై తరాలకు చెందిన తల్లిదండ్రులు కూడా అదే కోరుకున్నప్పటికీ నేటి కాలంలో ఉన్నన్ని విద్య అవకాశాలు అప్పట్లో ఉండేవి కాదు అయినప్పటికీ అందుబాటులో ఉన్న విద్యను తమ పిల్లలకు అందించడానికి వారు ఎంతో తపన పడ్డారు. ప్రస్తుత కాలానికి వస్తే ప్రభుత్వ పాఠశాలలో నేటి కాలానికి అవసరమైన స్థాయి విద్యను అందించడంలో విఫలం కావడమే తల్లిదండ్రులు ప్రైవేటు వైపు మిగతా 2లో

ఆర్భాటం తప్ప నాణ్యతపై పట్టింపు లేదు

ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ కరువు

నైపుణ్యం లేని విద్య పిల్లలకు శాపం మాత్రమే

లక్షల్లో ఫీజులు కట్టిన ఫలితం ఏమిటి ?

పెడత్రోవ పడుతున్న ప్రైవేటు విద్యాసంస్థల వ్యాపార ధోరణులు

### కనక దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న
## ముఖ్యమంత్రి దంపతులు



ఇంద్రకీలాద్రిపై ఘన స్వాగతం పలికిన అధికారులు, ప్రజాప్రతినిధులు

సతీసమేతంగా అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల ఆశీర్వచనం





**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఆయన సతీమణి నారా భువనేశ్వరితో కలిసి ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనక దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ముఖ్యమంత్రి దంపతులకు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, ఆర్‌జేసీ మిగతా 2లో

### ఏ క్షణంలో అయినా
## మాజీ సీఎం అరెస్టు !



**బెంగళూరు :** దీంతో గత వారమే తనకు బెయిల్ కావాలంటూ.. యడియూరప్ప.. బెంగళూరు స్పెషల్ కోర్టును ఆశ్రయిం చారు. తనపై అక్రమంగా కేసు నమోదు చేశారని రాజకీయ ప్రేరేపితమేనని చెప్పారు. తప్పు తప్పే.. కేంద్రంలో తమ పార్టీ అధికారంలో ఉన్నా.. రాష్ట్రంలో తనకు అనుకూల నాయకులు ఉన్నా.. తప్పు చేసిన వారిని చట్టం వెంటాడుతూనే ఉంటుందని చెప్పడానికి ఇది పెద్ద ఉదాహరణ. 17 ఏళ్ల బాలికపై ఆమె తల్ల సమక్షంలోనే మిగతా 2లో

### సీపీఎస్ రద్దు అనే పవన్ స్టేట్‌మెంట్
## నిలబడుతుందా?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తాజా ఎన్నికల్లోనూ ఆయనకే ఉద్యోగులు జై కొట్టారు. బాబు మాత్రం సీపీఎస్ రద్దు అని ఎక్కడా అనలేదు. మరి బాబు అనలేనిది పవన్ ఎందుకు అన్నారు అన్నదే చర్చ. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బోల్డ్ గా ఒక స్టేట్మెంట్ అయితే ఇచ్చేశారు. అది ఆవేశంతో కాదు ఉద్యోగుల పట్ల సానుభూతితోనే అనుకోవాలి. వారి మీద అభిమానంతో కమిట్ మెంట్ తోనే ఒక హామీ ఇచ్చారు అని అనుకోవాలి. ఇంతకీ పవన్ కళ్యాణ్ ఇచ్చిన ఆ స్టేట్మెంట్ ఏంటి అంటే ప్రభుత్వ ఉద్యోగుల అతి పెద్ద డిమాండ్ అయిన సీపీఎస్ రద్దు అన్నది. ఈ హామీ జగన్ కూడా పాదయాత్రలో మిగతా 2లో

### అసెంబ్లీకి
## జగన్ దూరం ?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 17 లేదా 19 నుంచి ప్రారంభం అవుతాయని టాక్ నడుస్తోంది. 17 మంచి రోజు ఏకాదశి తిథి ఉంది. అయితే అదే రోజున బక్రీద్ పండుగ కావడంతో 19 తేదీ బుధవారం మంచి ముహూర్తం ఉన్నందున ఆ రోజు జరిగే అవకాశాలు ఉండొచ్చు అని అంటు న్నారు. ఏది ఎమైనా మిగతా 2లో





## ఆరు నెలల్లో సూపర్ సిక్స్

7వ పేజీలో

## నేటితరం పిల్లల విషయంలో తల్లితండ్రులు మారాలి

4వ పేజీలో

## ఇటలీలో గాంధీ విగ్రహం ధ్వంసం



### ఖలిస్థాన్ సానుభూతి పరుల ఘాతుకం


**ఇటలీ :** ప్రధాని పర్యటన వేళ ఇటలీలో భారత్ కు ఘోర అవమానం జరిగింది. ప్రధాని నరేంద్ర మోడీ జీ 7 సదస్సులో పాల్గొనేందుకు గురువారం (జూన్ 13) ఇటలీ పర్యటనకు వెడుతున్న సంగతి తెలిసిందే. సరిగ్గా ఈ సమయంలో ఖలిస్థాన్ సానుభూతి పరులు ఇటలీలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఆ మిగతా 2లో

### తేల్చుకోలేకపోతున్న
## రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** సార్వత్రిక ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ఇండియా కూటమి పరాజయం చెందినప్పటి కూటమికి నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాత్రం డబుల్ ధమాకా కొట్టారు. ఆయన పోటీ చేసిన రెండు లోకసభ నియోజక వర్గాల్లో మంచి మెజార్టీతో గెలుపొందారు. అయితే రాహుల్ గాంధీకి ఇబ్బందికర పరిస్థితి తలెత్తింది. తాను ఏ నియోజకవర్గం నుంచి ప్రాతినిద్యం వహించాలి ఏ నియోజకవర్గం రాజీనామా చేయాలి అనేది తేల్చు కోలేకపోతున్నారు. వయనాడ్, రాయ్‌బరేలీలలో ఏ నియోజక వర్గంలో కొనసాగాలనేది తేల్చు కోలేకపోతున్నానని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కేరళలోని మలప్పురంలో బుధవారం జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ ఈ విషయంలో తానూ ఏమీ తేల్చుకోలేక పోతున్నానన్నారు. ఏమైనా తాను ఏదో ఒక నియోజకవర్గానికి మాత్రమే ఎంపీగా ఉండాల్సి ఉంటుందన్నారు. తన నిర్ణయంతో రెండు నియోజకవర్గాలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. తనను భారీ మెజార్టీతో గెలిపించిన వయనాడ్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. దేశంలో విమానాశ్రయాలు, నౌకాశ్ర యాలు అదానీకి అప్పగించాలని దేవుడు ఆదేశించారా? అని ఎద్దేవా చేశారు. తాను మానవమాత్రుడినేనని... తనకు పేదలు, దేశమే దైవమన్నారు. నేనేం చేయాలో వారే చెబుతార న్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత మోదీ తన వైఖరిని మార్చు కోవాల్సిందే అన్నారు. ఆయనకు ప్రజలు స్పష్టమైన సందేశం ఇచ్చారని మెజార్టీ రాకపోవడాన్ని ఉద్దేశించి అన్నారు.

### మెగా డీఎస్సీపై బాబు
## తొలి సంతకం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఈ నెల 12న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీ కారం చేసిన చంద్రబాబు నాయుడు... గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇందులో భాగంగా ఈ రోజు సాయంత్రం 4:41 గంటలకు సచివాలయం మొదటిబ్లాక్‌లోని తన ఛాంబర్ లో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్నికల మిగతా 2లో

### బీఆర్ఎస్ ప్రతిపక్ష
## హోదా గల్లంతు

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** మూలిగే నక్కపై తాటిపండు పడ డం అంటే ఇదేనేమో? కష్టాలన్నీ ఒకేసారి చుట్టుముడితే ఇంతేనేమో? సరిగ్గా ఏడాది కిందట మిగతా 2లో

### బీజేపీ వనంలోకి
## వైసీపీ రోజా?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకోబోతు న్నాయా..? మూలిగే నక్కపై తాడి పండు పడిన చందంగా వైసీపీ అధి నేత, మాజీ సీఎం మిగతా 2లో

## సీఎంగా ఛార్జ్ తీసుకోగానే కొడాలి నానికి షాక్!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు.. గురువారం సీఎంగా బాధ్యతలు చేపట్టిన రోజే కొడాలి నాని భద్రత విషయంలో నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ప్రధానంగా గత ప్రభుత్వంలో మాజీ మంత్రి, గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని ఒక వైరల్ టాపిక్ అనే చెప్పాలి. అయితే తాజాగా ఏపీలో వైసీపీ ప్రభుత్వం స్థానంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో కొడాలి నానికి చంద్రబాబు సర్కార్ భారీ షాకిచ్చింది. ఇందులో భాగంగా నానీకి భద్రతను తొలగించారు! అవును... మాజీమంత్రి, గుడివాడ మాజీ ఎమ్మెల్యే కొడాలి మిగతా 2లో



# ఎడిటర్ వాయిస్

## ఉపాధి కల్పన !

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే దేశం ఎదుర్కునే అతి పెద్ద సవాల్ అని రాయిటర్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో పాల్గొన్న పలువురు ఆర్థిక వేత్తలు కొద్దిరోజుల క్రితం అభిప్రాయపడ్డారు. ఆ సంస్థ సంప్రదించిన ఆర్థిక నిపుణుల్లో 60 శాతం మంది నిరుద్యోగ రక్కసి దేశాన్ని పీల్చి పిప్పి చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 30 శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగకపోవడం, ఆరు శాతం మంది పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నాలుగు శాతం మంది పేదరికాన్ని ప్రధాన సమస్యలుగా పేర్కొన్నారు. దశాబ్దకాలం పాటు అనుసరించిన ఉపాధి రహిత అభివృద్ధి విధానాల వల్ల నిరుద్యోగం విపరీతంగా పెరిగిందని, ఫ్యాక్టరీలలో పూర్తికాలం పని ఉండని పరిస్థితి నెలకొందని, దీంతో అభివృద్ధిలో శ్రామిక శక్తి రేటు గణనీయంగా పడిపోతోందని ప్రసిద్ధ ఆర్థికవేత్త కునాల్ కుందు అభిప్రాయపడ్డారు. పనిచేసే వారికి కూడా పాక్షిక ఉద్యోగ-ఉపాధి పరిస్థితులు దేశవ్యాప్తంగా పెరుగుతున్నాయని, ఫలితంగా వ్యక్తుల ఆదాయం గణనీయంగా తగ్గుతోందని, దీని ప్రభావం సరుకుల డిమాండ్ మీద పడుతోందని కూడా ఆయన విశ్లేషించారు. ప్రపంచబ్యాంకు మాజీ ఆర్థిక సలహాదారు డాక్టర్ కౌశిక్ బసు ప్రపంచంలోనే అత్యధికంగా భారతదేశంలోని యువతలో నిరుద్యోగం పెరుగుతోందని గత నెలాఖరులో పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) గణాంకాలను ఉదహరిస్తూ ఆయన ట్వీట్ చేశారు. 'నినాదాల వెనుక దాక్కోవడం మానేయాలి. రాజకీయాలను పక్కనపెట్టాలి. తక్షణం దిద్దుబాటు చర్యలు చేపట్టాలి.' అని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న నిరుద్యోగ తీవ్రతకు కొన్ని ఉదాహరణలు మాత్రమే! నిజానికి దేశంలో ఉద్యోగ, ఉపాధి వనరులకు కొదవేం లేదు. గత ఏడాది పార్లమెంటుకు ఇచ్చిన రాత పూర్వక సమాధానంలో మార్చి 2021 నాటికి దేశ వ్యాప్తంగా 9.79 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనే ఈ ఖాళీలున్నాయని, ఒక్క రైల్వేలోనే 2.93 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందని తెలిపింది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ప్రైవేట్ స్కూళ్లు !

మొగ్గు చూపుతున్నారని ప్రధాన కారణం చెప్పాలి . ప్రైవేటు స్కూల్లో నాణ్యమైన విద్య పేరుతో దోపిడీ వరకు తీసుకెళ్లింది . జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు . ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే తెలివైన విద్యార్థులకు అనువైన విద్యను అందించడంలో విఫలమవుతున్నారు . 1980 దశాబ్దంలో క్రమంగా ప్రారంభమైన విద్యా ప్రైవేటీకరణ మాదిరిగా రూపొందినది . ఇప్పుడు పాఠశాలలను సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా సంస్థలుగా గుర్తించి రుణాలు మంజూరు చేయాలని స్థాయికి విద్యారంగం చేరుకోటమే కార్పొరేట్ పాఠశాలల యాజమాన్య లక్ష్యం .

అక్రమాల దిశగా జిల్లాలో ప్రవేటు విద్య ?

జిల్లాలో ప్రైవేటు విద్యారంగం ఎప్పటికప్పుడు ప్రభుత్వ బోధన్ తో సరిపోల్చుకొని తమను తాము సరిదిద్దుకోవటం లేదా మరింత మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయడం చేశాయి . కానీ క్రమంగా మెరుగైన విద్య కోసం పోటీ పెరగకపోవడంతో ఇక్కడ కూడా అక్రమాలుకు చోటు చేసుకుంటూ ప్రారంభం అయింది . విద్యార్థి సహజ ప్రతిభకు సంబంధించిన వాస్తవాలను మెరుగుపరుస్తూ పరీక్షల్లో వారి సహజ పరిజ్ఞానం కంటే ఎక్కువ మార్కులు వేస్తూ తల్లిదండ్రులకు మభ్యపెట్టడం ఎక్కువైంది నిజం తెలిస్తే విద్యార్థిని వేరే పాఠశాలకు భయంతో మభ్య పెట్టడం మొదలైంది? ఈ విధంగా అధిక మార్కులు వేయటం ద్వారా ప్రారంభమైన అనైతికత క్రమంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలో లేదా ఇతర ప్రైవేటు విద్యాసంస్థల్లో వివిధ ర్యాంకులు వచ్చినాయని మా పాఠశాలలో చేర్చండి అని ఏజెంట్లను నియమించుకుని మధ్యస్థాయి అంతకంటే తక్కువ ర్యాంకులు వచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులు ముక్కు పిండిలా నగదువసూలు చేస్తూ ఈ విధంగా ర్యాంకులు వచ్చినాయి మా పాఠశాలలో

చేర్పించండి అని కాన్సెప్ట్ పేరుతో కొత్త పోకడలు మొదలు పెడుతున్నారు. ఐఐటి, ఐఎఫ్ఎస్సి, టెక్నో, ఇంటర్నేషనల్, సెంట్రల్ సిలబస్ ఇలా ఎన్నో రకాల స్కూళ్లు జిల్లాలో కుప్పలు తెప్పలుగా వెలిశాయి. విద్యార్థుల వేట నిత్యకృతంగా మారిపోయింది. క్రమంగా విద్యారంగాన్ని ప్రైవేటు యాజమాన్యాలు శాసించే స్థాయికి వచ్చి జిల్లా విద్యాశాఖ అధికారులు మర్చుకు చేసుకొని వారు అడిగినంత ముట్టజెప్పి ఫీజులు నియంత్రణ లేకుండా కార్పొరేట్ యాజమాన్యం జిల్లా విద్యాశాఖ అధికారులు తమ గుప్పెట్లో పెట్టుకుని నాణ్యమైన విద్యను లేకుండా ప్రకటనల పేరుతో బ్యూటీ కొట్టిస్తూ విస్తరించబోతున్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా స్పందించి జిల్లాలో ఉన్న ప్రైవేటు స్కూల్ మీద దృష్టి సాధించాలని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

## ముఖ్యమంత్రి దంపతులు

రత్నరాజు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎస్.రామరావు, మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, తెలుగుదేశం నాయకులు బుద్దా వెంకన్న, కె.పట్టాభి రామ్, నాగుల్ మీరా, జంపాల సీతారామయ్య తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చిన్నారులు సంప్రదాయ నృత్యంతో స్వాగతం నడుమ ముఖ్యమంత్రి దంపతులు రాజగోపురం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో ముఖ్యమంత్రి దంపతులకు స్వాగతం పలికి వేదమంత్రోచ్ఛారణతో అమ్మవారి దర్శనానికి తోడ్కొని వెళ్లారు. అంతరాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలికారు. దేవాదాయ శాఖ కమిషనర్, ఆలయ ఈవోలు ముఖ్యమంత్రి దంపతులకు అమ్మవారి శేషవస్త్రం, పట్టు వస్త్రాలను, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి దంపతులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## మాజీ సీఎం అరెస్టు !

భయ భ్రాంతులకు గురి చేసి లైంగిక దాడికి యత్నించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ అగ్రనేత, సీనియర్ మోస్ట్ రాజకీయ చాణిక్యుడు.. బీఎస్ యడియూరప్ప. గత మూడు మాసాల కిందట తీవ్ర నేరాలకు సంబంధించిన 'పోక్సో' కేసు నమోదైంది. అయితే.. అప్పట్లో రాష్ట్రంలో ఎన్నికలు రావడంతో విచారణ పుంజుకోలేదు. ఇప్పుడు ఎన్నికలు ముగిసి.. ఫలితం కూడా వచ్చేసిన దరిమిలా కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసును దూకుడుగా ముందుకు తీసుకువెళ్తోంది. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్న నేపథ్యంలో బీజేపీని టార్గెట్ చేసుకున్న కాంగ్రెస్.. యడియూరప్పపై నిశితంగా దృష్టి పెట్టింది. అయితే.. ఎ క్కడా చట్ట ఉల్లంఘనలకు మాత్రం పాల్పడలేదు. దీంతో గత వారమే తనకు బెయిల్ కావాలంటూ.. యడియూరప్ప.. బెంగళూరు స్పెషల్ కోర్టును ఆశ్రయిం చారు. తనపై అక్రమంగా కేసు నమోదు చేశారని రాజకీయ ప్రేరేపితమేనని చెప్పారు.

## నిలబడుతుందా?

భాగంగా ఇచ్చారు. దానిని అమలు చేయలేదనే ఉద్యోగులు పూర్తి యాంటీ అయ్యారు. ఆ తరువాత కథ అందరికీ తెలిసిందే. ఇక పోతే చంద్రబాబు మాత్రం ఏ రోజూ ఈ హామీని తలకెత్తుకోలేదు. ఆయన 2014లోనూ ప్రభుత్వ ఉద్యోగుల మన్ననలు పొందారు. కానీ ఈ హామీ మాత్రం ఇవ్వలేదు. తాజా ఎన్నికల్లోనూ ఆయనకే ఉద్యోగులు జై కొట్టారు. బాబు మాత్రం సీపీఎస్ రద్దు అని ఎక్కడా అనలేదు. మరి బాబు అనలేనిది పవన్ ఎందుకు అన్నారు అన్నదే చర్చ. పవన్ జనసేన అధినేతగా మీటింగులో మాట్లాడుతూ ఈ స్టేట్మెంట్ ఇచ్చారు అని అంటున్నారు. పొత్తుల కంటే ముందు ఇచ్చిన హామీగా కూడా దీనిని చెబుతున్నారు. అయితే ముందు ఇచ్చారా లేక వెనక ఇచ్చారా అన్నది పక్కన పెడితే పవన్ టీడీపీ కూటమిలో కీలక నాయకుడు. అతి ముఖ్య భూమికను ఆయన ప్రభుత్వంలో పోషిస్తున్నారు. మరి అటువంటి నేత ఇచ్చిన ఈ హామీని ఉద్యోగులు లైట్ తీసుకుంటారా పవన్ ని పట్టించుకోమని అడగకుండా ఉంటారా అన్నదే ఇపుడు చర్చకు వస్తున్న విషయం. ఇంతకీ పవన్ ఇచ్చిన ఈ హామీ ఏంటి అంటే తాను ప్రభుత్వ ఉద్యోగి కుమారుడిగా చెబుతున్నా సీపీఎస్ రద్దు చేయడం తథ్యమని ఆయన అంటున్నారు.

## జగన్ దూరం?

మరో వారం రోజుల వ్యవధిలో కొత్త అసెంబ్లీ సమావేశం కావడం ఖాయం. ఈ నెలాఖరుతో ఓటాను అకౌంట్ బడ్జెట్ కాలపరిమితి ముగుస్తుంది. పూర్తి స్థాయి బడ్జెట్ ని అసెంబ్లీ సమావేశాలను నిర్వహించి ఆమోదించుకోవాలి. అలాగే కొత్త సభ్యులు అంతా అసెంబ్లీ ప్రమాణం చేయాలి. స్పీకర్ ఎన్నిక జరగాలి. అందువల్ల అసెంబ్లీ సమావేశాలు సాధ్యమైనంత తొందరలో నిర్వహిస్తారు. మరి అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరవుతారా అన్న చర్చ అయితే సాగుతోంది. ఆయన వస్తారు అన్న వారు ఉన్నారు. రారు అని అంటున్న వారూ ఉన్నారు అయితే జగన్ మదిలో ఏముందో ఎవరికీ తెలియదు. ఇదిలా ఉంటే వైసీపీ ఎమ్మెల్సీల సమావేశంలో మాత్రం జగన్ అన్న మాటలు చూస్తే ఆయన అసెంబ్లీకి దూరంగానే ఉంటారు అన్నది చూచాయగా తెలుస్తోంది అని అంటున్నారు. వైసీపీ ఎమ్మెల్సీలే ఇక మీదట ప్రతిపక్ష పాత్ర పోషించాలి అని జగన్ దిశానిర్దేశం చేశారు. అధికార పక్షం నోరెత్తనీయదని అయినా గట్టిగానే పోరాటం చేయాలని ఆయన సూచించారు. ముప్పయి మందికి పైగా ఎమ్మెల్సీలతో మెజారిటీ ఉన్న చోటనే అధికార పక్షం నోరెత్తనీయదు అని జగన్ భావిస్తున్నారు అంటే పట్టుమని పదకొండు మంది ఎమ్మెల్యేలతో ఉన్న అసెంబ్లీలో ఏ విధంగా కట్టడి చేస్తుంది అన్నది బహుశా జగన్ ఊహించకుండా ఉండరు. అసెంబ్లీ మొత్తం మీద టీడీపీ కూటమి పరచుకుని ఉంది. అసలు ప్రధాన ప్రతిపక్ష హోదా అన్నదే లేదు. దాంతో ఏ విధంగానూ వైసీపీ అడుగు పెట్టే వీలు లేదు. అయితే జగన్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యల మీద చర్చించాలనుకున్నా అక్కడ కుదరదు అని అంటున్నారు. దాంతో జగన్ కొంత సమయం చూసి ప్రజా క్షేత్రంలోకి వెళ్ళి అక్కడే తేల్చుకోవాలనుకుంటున్నారు అని తెలుస్తోంది. మొత్తం మీద ఎమ్మెల్సీల భుజ స్కంధాల మీదనే జగన్ ప్రతిపక్ష పాత్ర పోషించే బాధ్యతను పెట్టేశారు. కొంతకాలం పాటు చట్ట సభలలో గట్టిగా పోరాటం చేయాల్సిందే. జనం మూడ్ చూసి అపుడు ప్రజా పోరాటాలు చేయవచ్చు అన్నది జగన్ ఆలోచనగా ఉంది. అదే ఆయన చెప్పుకొచ్చారు. మరి జగన్ చెప్పినట్లుగా శాసన మండలిలో మెజారిటీ ఉన్న వైసీపీ ఎమ్మెల్సీలు పోరాటం చేయగలరా అన్నదే చర్చగా ఉంది. జగన్ విషయం తీసుకుంటే ఆయన కేసీఆర్ మాదిరిగానే అసెంబ్లీకి దూరంగా ఉంటారు అని అంటున్నారు. మరి కేసీఆర్ కి అయితే కేటీఆర్ హరీష్ రావు సహా కీలక నేతలు అంతా అసెంబ్లీలో మాట్లాడేందుకు ఉన్నారు. జగన్ పెద్దిరెడ్డి తప్ప పెద్దగా ఎవరూ కనిపించని ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో వైసీపీ సాధించేది ఏమిటి అన్న చర్చ కూడా వస్తోంది.

## తొలి సంతకం

సందర్భంగా ఇచ్చిన హామీల మేరకు ఐదు ఫైల్స్‌పై సంతకం చేశారు. ఇందులో భాగంగా మొదటి సంతకాన్ని 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ఫైల్ పై చేశారు చంద్రబాబు. అనంతరం ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ఫైల్ పై రెండో సంతకం చేశారు. అనంతరం సామాజిక పింఛన్లు రూ.4 వేలకు పెంచే దస్త్రంపై మూడో సంతకం చేశారు. అనంతరం అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణనపై నాలుగు, ఐదు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరభ్ కుమార్ ప్రసాద్ తో పాటు మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, ఇతర నేతలు, అధికారులు పాల్గొన్నారు.

కేటగిరీల వారీగా పోస్టుల వివరాలు!: సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) - 6,371, స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్.ఏ) - 7,725, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ) - 132 ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్ (టీజీటీ) - 1781, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ (పీజీటీ) - 286, ప్రిన్సిపల్స్ - 52

## గుడికి సంబంధించి స్థల వివాదం...తప్ప రాజకీయ గొడవ కాదు

### టిడిపి, బిజెపి కార్యకర్తలు దారి కాచి రాడ్లతో, కర్రలతో చేసిన దాడి అని తప్పుడు వార్త కొన్ని పత్రికల ప్రచరణపై వివరణ



**అనపర్తి,విశ్వం వాయిస్ న్యూస్:** అనపర్తి సావరం గ్రామానికి చెందిన అన్నదమ్ములు అయిన చల్లబోయిన కృష్ణ మరియు చల్లబోయిన అప్పన్న బాబులకు మరియు అదే గ్రామానికి చెందిన మేడిశెట్టి అర్జున్ అను వాళ్ళకి అదే గ్రామంలో పంచాయితీ ఖాళీ స్థలం నందు గల చిన్న కనకదుర్గమ్మ గుడి విషయంలో సుమారు 5 నెలల నుండి వారి ఇరు కుటుంబాలకు మధ్య గొడవలు జరుగుతున్నట్లు, సదరు విషయం పెద్దలలో కూడా పెట్టినట్లు అయినప్పటికీ పరిష్కారం కాలేదు. సదరు విషయంపై ఇరు కుటుంబాల వారు గురువారం ఉదయం గుడి విషయమై గొడవ పడగా ఇరువు వర్గాల వారికి గాయాలు అయినవి. ఇరువురు ఇచ్చిన హాస్పిటల్ స్టేట్మెంట్లపై కేసులు నమోదు చేయడం జరిగినది. అదేవిధంగా మరలా ఎటువంటి సంఘటనలు జరుగకుండా, ఇరువురిని బైండోవర్ చేయడం జరుగుతుంది. ఇది కేవలం గుడికి సంబంధించి స్థల వివాదం తప్ప రాజకీయంగా జరిగినది కాదని వివరణ.

## గాంధీ విగ్రహం ధ్వంసం

సందర్భంగా కెనడాలో హత్యకు గురైన ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్‌కు అనుకూలంగా నినాదాలు చేశాడు. ఘటన జరిగిన వెంటనే అధికారులు ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. ఈ చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని భారత రాయబార కార్యాలయం డిమాండ్ చేసింది.

## హోదా గల్లంతు

కిక్కిరిసి ఉన్న ఆ పార్టీ ఇప్పుడు సగానికి ఖాళీ అవుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం.. లోక్ సభ ఎన్నికల్లో చరిత్రలో తొలిసారి ఖాతా కూడా తెరవకపోవడం.. వీటి మధ్యలో అధినేత కుమార్తె జైలుపాలవడం.. ఇలా అన్ని పరిణామాలతో పార్టీ నుంచి పెద్దఎత్తున వలసలు కొనసాగనున్నట్లు తెలుస్తోంది.

**ఇంతటితో కథ ముగిసిందా..? :** బీజేపీ రెండో పెద్ద పార్టీగా ఎదుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో బీఆర్ఎస్ కథ ముగిసినట్లేనా? అనే అనుమానం తలెత్తుతోంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాలు గెలుచుకున్న కారు పార్టీ నుంచి ఇప్పటికే ముగ్గురు జంప్ అయ్యారు. వీరంతా అధికార కాంగ్రెస్ లో చేరారు. ఇంతలో లోక్ సభ ఎన్నికలు రావడంతో వలసలు ఆగాయి. ఇప్పుడు అవి కూడా పూర్తికావడం, బీఆర్ఎస్ ఘోర ప్రదర్శన చేయడంతో మళ్లీ పార్టీ నుంచి జంపింగ్ లు మొదలు కానున్నట్లు చెబుతున్నారు.

**ఒకేసారి అంతమందా..? :** కొన్ని విశ్లేషణల ప్రకారం బీఆర్ఎస్ నుంచి ఏకంగా 22 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్, బీజేపీ వైపు చూస్తున్నారని సమాచారం. కారు పార్టీలో తమకు భవిష్యత్ ఉండదని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**ప్రతిపక్ష హోదా గల్లంతేనా? :** జంపింగ్ లను కూడా కలుపుకొని బీఆర్ఎస్ బలం 38 అనుకున్నా.. 22 మంది పార్టీ మారితే మిగిలేది 16 మంది ఎమ్మెల్యేలు మాత్రమే. తెలంగాణ శాసనసభలో మొత్తం సభ్యుల సంఖ్య 119. ప్రతిపక్ష హోదా రావాలంటే ఇందులో పది శాతం ఎమ్మెల్యేలు ఉండాలి. అంటే.. 19. కానీ, బీఆర్ఎస్ కు 16 మంది మాత్రమే మిగులుతున్నారు. దీంతో ముందుగా ప్రతిపక్ష హోదా గల్లంతు కానుంది.

## వైసీపీ రోజా?

జగన్ మోహన్ రెడ్డికి మరో బిగ్ షాక్ తగలబోతుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అధికార మదంతో కొందరు మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు రెచ్చిపోయారు. ప్రతిపక్ష తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై బూతులతో దండయాత్ర చేశారు. చంద్రబాబు ఫ్యామిలీని సైతం వదల్లేదు. భువనేశ్వరితో పాటు నారా లోకేశ్, బాలకృష్ణ వంటి నేతలపైనా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉన్నాం.. మనల్ని ఎవరూ ఏమీ చెయ్యలేరన్న అహంతో విర్రవీగారు. మొదటి నుంచి వీరి ప్రవర్తనను జాగ్రత్తగా పరిశీలిస్తూ వచ్చిన ప్రజలు ఓటు ద్వారా దిమ్మ తిరిగే షాకిచ్చారు. గత ఐదేళ్ల కాలంలో బూతులతో ప్రతిపక్ష పార్టీ నేతలపై రెచ్చిపోయిన నేతలందరూ ఓటమి పాలయ్యారు. తెలుగుదేశం కూటమి భారీ విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టారు. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రతిపక్ష పార్టీల నేతలపై ఇష్టారీతిలో వ్యాఖ్యలు చేసిన వారిని వదిలేది లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో అధికారంలో ఉన్నప్పుడు బూతులతో ప్రతిపక్ష నేతలపై రెచ్చిపోయిన వైసీపీ నేతల్లో వణుకు మొదలైంది. ఈ క్రమంలో కొందరు నేతలు వైసీపీని వీడి సేఫ్ జోన్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రులు, దేశంలోని ఎన్డీయే పక్ష పార్టీల నేతలు హాజరయ్యారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు, పవన్, మోదీల మధ్య అనుబంధాన్ని చూసిన వైసీపీ నేతలు రాబోయే రోజుల్లో వైసీపీకి గడ్డుకాలమేనన్న నిర్ధారణకు వచ్చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, పవన్ పై బూతులతో రెచ్చిపోయిన కొడాలి నాని, వల్లభనేని వంశీ, ఆర్కే రోజా, అంబటి రాంబాబు, అనిల్ కుమార్ యాదవ్ వంటి నేతల్లో ఆందోళన మొదలైంది. అధికారంలో ఉండగా చేసిన అక్రమాలు, అరాచకాల కారణంగా తమ అరెస్ట్ ఖాయమని వారు భావిస్తున్నారట. చంద్రబాబు యాక్షన్‌లోకి దిగకముందే వైసీపీని వీడి సేఫ్ జోన్‌లోకి వెళ్లాలని ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయంలో ఆర్కే రోజా ముందు వరుసలో ఉన్నట్లు ఏపీ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. చంద్రబాబు, పవన్ కల్యాణ్ పై అధికారంలో ఉన్నప్పుడు ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన విషయం తెలిసిందే. రోజాపై తెలుగుదేశం నేతలతో పాటు జనసేన నేతలుసైతం ఆగ్రహంతో ఉన్నారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన నాటినుంచి ఆర్కే రోజా ఎక్కడా కనిపించలేదు. వినిపించలేదు. ఆమె చెన్నై వెళ్లారా? బెంగళూరు వెళ్లారా అనే విషయంపైనా స్పష్టత లేదు. పోలింగ్ రోజే రోజా తన ఓటమిని అంగీకరించేసి, వైసీపీపై విమర్శలు గుప్పించారు. ఆ తరువాత ఓట్ల లెక్కింపు రోజున కౌంటింగ్ ప్రారంభమైన కొద్ది గంటలకే ఓటమి తథ్యమని అర్థం చేసుకుని రోజా అక్కడి నుండి వెళ్లిపోయారు. మీడియాతో కూడా మాట్లాడలేదు. అంతే అప్పటి నుంచి ఇప్పటి వరకూ రోజా అజ్ఞాత వాసం చేస్తున్నారు. వైసీపీని వీడి సేఫ్ పార్టీలోకి చేరలన్న ఉద్దేశంతో ఉన్నారని ఆమె వర్గీయులు చెబుతున్నారు. రోజాకు తెలుగుదేశం, జనసేన తలుపులు ఎప్పుడో మూసుకుపోయాయి. ఇక మిగిలింది బీజేపీ మాత్రమే. అందుకే ఆమె కమలం గూటికి చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు. అందులో భాగంగానే మూడో సారి ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని మోడీకి, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు అభినందనలు తెలుపుతూ రోజా ట్వీట్లు చేశారు. ఈ ట్వీట్ల ద్వారా బీజేపీ వర్గాలతో టచ్ లోకి వెళ్లి ఆ పార్టీ గూటికి చేరాలని ఆమె విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు పరిశీలకులు సైతం విశ్లేషిస్తున్నారు. అయితేఅవేమంత ఫలించే అవకాశాలు పెద్దగా లేవనీ అంటున్నారు. మొత్తం మీద రోజా వైసీపీకి సాధ్యమైనంత దూరం జరిగితేనే తనకు సేఫ్ అని భావిస్తున్నారన్నది మాత్రం వాస్తవం.

## కొడాలి నానికి షాక్!

నానికి భద్రతను తొలగించింది చంద్రబాబు ప్రభుత్వం! ఇప్పటివరకూ కొడాలి నాని ఇంటివద్ద ఉన్న భద్రతా సిబ్బందితోపాటు ఆయన వ్యక్తిగత భద్రతా సిబ్బందినీ తొలగించారు! దీంతో... వారంతా వెనక్కి రానున్నారు. ఈ మేరకు తాజాగా ఆదేశాలు జారీ అయ్యాయి. ఏపీ ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు.. గురువారం సీఎంగా బాధ్యతలు చేపట్టిన రోజే కొడాలి నాని భద్రత విషయంలో నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అయితే... సాధారణంగా ప్రభుత్వాలు మారిన సమయంలో.. మాజీ మంత్రులకు భద్రతను ఉపసంహరించుకోవడం అత్యంత సహజం అని టీడీపీ నేతలు చెబుతున్నారు. మరోపక్క ఇటీవల ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కొడాలి నాని నివాసం వద్ద తీవ్ర అలజడి చెలరేగిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... తెలుగు యువత కార్యకర్తలు కొంతమంది కొడాలి నాని ఇంటివద్దకు చేరి కోడిగుడ్లతో దాడి చేశారు. ఇలాంటి సమయంలో భద్రతను ఉపసంహరించడంపై చర్చ మొదలైంది. కాగా... గుడివాడలో తిరుగులేని నేతగా ఎదుగుతూ 2004 నుంచి వరుసగా నాలుగుసార్లు గెలిచిన కొడాలి నాని.. ఈ ఎన్నికల్లో ఓటమి పాలైన సంగతి తెలిసిందే.

## అమలాపురం కౌన్సెలర్లలో లుకలుకలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం మున్సిపాలిటీ లో 30 మంది కౌన్సిలర్లు ఉంటారు. అధికార వైసీపీ కౌన్సిలర్లు 20 మంది, జనసేన 6 గురు, టిడిపి నలుగురు ఉంటారు. మంత్రి సుభాష్ టిడిపి లో చేరడంతో ఆయన తల్లి టిడిపి కి రావడంతో కూటమి బలం 11 కాగా వైసీపీ బలం 19 గా మారింది. ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ రావు వున్నారు. మరో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయల్ ఇంకా ఎక్స్ అఫీషియో సభ్యులుగా చేరలేదు.అంటే వైసీపీ బలం 21. టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ కలిస్తే 13 గా మారుతుంది.. మ్యాజిక్ ఫిగర్ చేరాలంటే అయిదుగురు వైసీపీ కౌన్సిలర్ కూటమి వైపు రావాలి.... నిబంధనలు ప్రకారం నాలుగు సంవత్సరాలు వరకు ఎటువంటి అవిశ్వాసం పెట్టెందుకు వీలు లేదు.. అంటే దాదాపు 9 నెలలు ఆగాలి...అయినా జనసేన నేతలు ఇప్పటికే తమ ప్రయత్నాలు మొదలుపెట్టి వైసిపి కౌన్సిలర్లు మద్దతు కూడా కోరడం విడ్డురంగా ఉంది. టిడిపి నేతల ఆశీస్సులు కోరిన ఒక జనసేన కౌన్సిలర్ వేగంగా పాలక ప్రతిపక్షాలను కలుస్తున్నారు. అదే విధంగా జనసేన మరో కౌన్సిలర్ ఒక వర్గానికి బాగా దగ్గరిగా ఉండటంతో వారు ఆ కౌన్సిలర్ వైపు మొగ్గ చూపుతున్నారు. ఇవి అన్నీ ఎందుకు అనుకున్న మరో కౌన్సిలర్ డైరెక్ట్ గా ప్రజా ప్రతినిధి ఆశీస్సులు కోరి ముందుకు వెళ్లిపోతున్నారు. అధికార టిడిపి కి ఏకైక మహిళా కౌన్సిలర్ వున్నారు. మంత్రి సుభాష్ తల్లితో ఇద్దరు అయ్యారు. వైసీపీ పాలక పక్ష నేత సంసాని బులి నాని సారథ్యంలో ఒకే మాటగా వున్న వైసీపీ కౌన్సిలర్ల లో అయిదుగుర్ని అధికార పక్షం తమ వైపునకు తిప్పుకుంటే 9 నెలల పాటు అధికారం లేకపోయినా కూటమి మాట కౌన్సిల్ లో చెల్లుబాటు అవుతుంది.

## వైఎస్ఆర్సిపి నాయకులు కక్ష పూరితంగానే మాపై దాడికి దిగారు

### జనసేన నాయకుడు వరదా సత్యనారాయణ (చిన్ని)




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చిన్నకొండేపూడి గ్రామా నికి చెందిన మాపై వైసీపీ నాయకులు కక్షపూరితంగానే దాడికి దిగారంటూ జనసేన పార్టీ నాయకుడు వరదా సత్యనారాయణ (చిన్ని) ఆయన నివాసం వద్ద మీడియాకు తెలియజేసారు. ఇటీవల కాలంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి అయిన బత్తుల బలరామకృష్ణకు అండగా నిలబడి గెలుపుకు పనిచేసినందుకు మా కుటుంబంపై కక్ష కట్టి వైయస్సార్సీపి పార్టీ నాయకులు,కార్యకర్తలయిన పోలినేటి సూర్యారావు,పోలినేటి నరసింహమూర్తి,పోలినేటి రామచంద్రం,పోలినేటి ఈశ్వరుడు,దాసరి బాబి,దాసరి నానాజీ,దాసరి లక్ష్మణ్ తదితరులు మా ఇంటి వద్దే విచక్షణారహితంగా దుర్భాషలాడుతూ మా కుటుంబీకులపై దాడికి పాల్పడ్డారని వరదా సత్యనారాయణ ఆరోపించారు. నా భార్య,నా కొడుకు, మా పొలంలో పనిచేసే ఒక దళిత మహిళపై కూడా క్రూరాతి క్రూరంగా దాడికి తెగబడ్డారని అన్నారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పోలీసులను సైతం భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. గతంలో కూడా వీరు వైసీపీ పార్టీ పేరుతో పలు కారణాలతో గొడవకు దిగిన సందర్భాలు ఉన్నాయని, వైయస్సార్సీపి నాయకుల వలన మా కుటుంబీకులకు ప్రాణహాని ఉందని మాకు జరిగిన అన్యాయంపై జిల్లా పోలీసు అధికారులు,రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,ఎంపీ పురందేశ్వరి తక్షణమే స్పందించి మా కుటుంబానికి తగిన రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నానని వరదా సత్యనారాయణ (చిన్ని) మీడియా ముఖంగా తెలిపారు.

## గుడ్ కేర్ హెూమ్‌లో

### వృద్ధుల ఆశ్రమంలో నందివాడ సాయినాథ్ దాతృత్వం


#### - కడియపులంక రాజేశ్వరి నర్సరీ వారు రెండుపూటలా భోజనాలు ఏర్పాటు





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కడియపులంక గ్రామంలో నివసిస్తున్న నందివాడ సాయినాథ్ ,రాజేశ్వరి నర్సరీ కడియపులంక వారు దాతృత్వంతో గుడ్ కేర్ హెూమ్ లో వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు మధ్యాహ్న,రాత్రి భోజనాలు ఏర్పాటు చేశారు. మనం తినే మంచి ఆహారాన్ని బలమైన ఆహారాన్ని వాళ్లకు కూడా ఏర్పాటు చేయాలని వాళ్ళకి భోజనాలు ఏర్పాటు చేశారు. భోజనాలు ఏర్పాటు చేసిన నందివాడ సాయినాథ్ కు మరియు వాళ్లను హెూముకు తీసుకొని రావటంలో ఎంతో కృషి చేసిన గుడ్ హెల్త్ క్లినిక్ డాక్టర్ సన్నీకి వృద్ధులు పేదవారు వికలాంగులు మంచి ఆహారం ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ఎంత ప్రాంతా ఏర్పాటు చేసిన సాయినాథ్ కి గుడ్ కేర్ హెల్పింగ్ సొసైటీ తరపున వరలక్ష్మి ధన్యవాదములు తెలిపారు.


## 16న కాకినాడ జిల్లా 'అరసం' ప్రథమ మహాసభ



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) కాకినాడ జిల్లా శాఖ ప్రథమ మహాసభ ఈనెల 16వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక పి.ఆర్. ప్రభుత్వ కళాశాలలో జరుగుతుందని అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మహాసభ కన్వీనర్ డా. వేదుల శ్రీరామశర్మ (శిరీష) సంచాలనంలో జరిగే సభకు కోనసీమ జిల్లా అరసం గౌరవాధ్యక్షులు దాట్ల దేవదానం రాజు అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథులుగా అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సభ్యులు వల్లూరు శివప్రసాద్, విశిష్ట అతిథులుగా పి.ఆర్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.వి.తిరుపాణ్యం, అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెరుకుమల్లి సింగారావు పాల్గొంటారు. సభలో తూ.గో.జిల్లా అరసం అధ్యక్షులు పడాల వీరభద్రరావు, ప్రధాన కార్యదర్శి ఎస్. ఆర్. పృథ్వి, మహాసభ కో-కన్వీనర్, కోనసీమ జిల్లా అరసం అధ్యక్షులు గండి స్వామి ప్రసాద్, సాహితీ విశ్లేషకుడు బొల్లోజు బాబా, రచయిత్రి పి. పద్మజా వాణి, ఆత్మీయ అభిభాషణ చేస్తారు. ఈ సందర్భంగా కవి సమ్మేళనం, కవితల పోటీల విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుంది.

## ఎమ్మెల్యే గొల్లపల్లినీ కలిసిన

### ఎస్‌టిటిపి. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు



**యానం , విశ్వం వాయిస్ న్యూస్:** యానాం ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న పలు సమస్యలు తెలియచేయడం జరిగింది ముఖ్యంగా అధ్యాప కులు కొరత ఎక్కువగా ఉంది అని ఫిజిక్స్ అండ్ హిస్టరీ అధ్యాపకులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అదే గతంలో కూడా విద్యార్థులు అదే సబ్జెక్టులలో తప్పడం వల్లే ఫలితాలు తగ్గడానికి కారణాలు ఉన్నాయి అని , అదే విధంగా గ్రంథాలయ అధ్యాపకులు ఖాళీలు ఉన్న కానీ ఇంతవరకు పూర్తిచేయలేదనీ తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వం సి బి ఎస్ సిలబస్ ప్రవేశపెట్టడం జరిగిందనీ దీనిపై పిల్లలకు సి బి ఎస్ సిలబస్ కోసం పూర్తి అవగాహన వచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న సమస్యలపై హెూం మంత్రి నమశ్శివాయం కి, విద్యశాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.

## నూతన రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ విద్యా వ్యవస్థను బలోపేతం చెయ్యాలి

### - ఏపి ఎం.టి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెన్నెడీ బాబు గొల్లపల్లి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** నూతనంగా కొలువుతీరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ టీచర్స్ ఫెడరేషన్ తరపున అభినందనలు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మొదటి సంతకం మెగా డిఎస్సి పై చేయడమనేది గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఊరటానిస్తుంది. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీరుతుంది. మునిసిపల్ విద్యావ్యవస్థకు అవరోధముగా వున్న జీ.ఓ ఎం.ఎస్ నెంబర్ 84 ను వెంటనే రద్దు చేయాలి. 1992 సంవత్సము నుండి ఇప్పటి వరకు జిల్లాపరిషత్ మరియు ప్రభుత్వ టీచర్స్ సర్వీస్ రూల్స్ లేవు. సర్వీస్ రూల్స్ లేనివారు సర్వీస్ రూల్స్ వున్న మునిసిపల్ టీచర్స్ ను జీ. ఓ 84 ద్వారా తమ అదీనంలోనికి తెచ్చుకున్నారు. భారత రాజ్యాంగ సవరణ 73 , 74 ద్వారా సంక్రమించిన పంచాయతీరాజ్ మరియు పురపాలక పరిధిలో గల పాఠశాలలు 11, 12 షెడ్యూల్ ప్రకారం పనిచేయాలి. మరియు అధికార విధులు నిర్వహించాలి. కాని పై షెడ్యూల్ ప్రకారం మన రాష్ట్రం లో అమలుచేయడం లేదు. 123 పురపాలక పరిధిలోనున్న జిల్లాపరిషత్, మండలపరిషత్ పాఠశాలలను మునిసిపల్ పరిధిలోనికి రప్పించి మునిసిపల్ ఎడ్యుకేషనల్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలి. జీ. ఓ ఎం. ఎస్ నంబర్ 117 ద్వారా ప్రాధమిక పాఠశాలలోని 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం ద్వారా గత మూడు సంవత్సరాలుగా 45 లక్షల విద్యార్థుల నుండి సుమారుగా 37 లక్షల కుతగ్గిపోయింది. కావున ఈ జీ. ఓ ను రద్దు పరచి ప్రాధమిక పాఠశాలల బలోపేతానికి సహకారం చేయాలి. బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలి. యాప్ ల భారం తగ్గించి ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపి ఎం.టి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెన్నెడీ బాబు గొల్లపల్లి కోరారు.

## నూతన రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ విద్యా వ్యవస్థను బలోపేతం చెయ్యాలి

### - ఏపి ఎం.టి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెన్నెడీ బాబు గొల్లపల్లి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** నూతనంగా కొలువుతీరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ టీచర్స్ ఫెడరేషన్ తరపున అభినందనలు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మొదటి సంతకం మెగా డిఎస్సి పై చేయడమనేది గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఊరటానిస్తుంది. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీరుతుంది. మునిసిపల్ విద్యావ్యవస్థకు అవరోధముగా వున్న జీ.ఓ ఎం.ఎస్ నెంబర్ 84 ను వెంటనే రద్దు చేయాలి. 1992 సంవత్సము నుండి ఇప్పటి వరకు జిల్లాపరిషత్ మరియు ప్రభుత్వ టీచర్స్ సర్వీస్ రూల్స్ లేవు. సర్వీస్ రూల్స్ లేనివారు సర్వీస్ రూల్స్ వున్న మునిసిపల్ టీచర్స్ ను జీ. ఓ 84 ద్వారా తమ అదీనంలోనికి తెచ్చుకున్నారు. భారత రాజ్యాంగ సవరణ 73 , 74 ద్వారా సంక్రమించిన పంచాయతీరాజ్ మరియు పురపాలక పరిధిలో గల పాఠశాలలు 11, 12 షెడ్యూల్ ప్రకారం పనిచేయాలి. మరియు అధికార విధులు నిర్వహించాలి. కాని పై షెడ్యూల్ ప్రకారం మన రాష్ట్రం లో అమలుచేయడం లేదు. 123 పురపాలక పరిధిలోనున్న జిల్లాపరిషత్, మండలపరిషత్ పాఠశాలలను మునిసిపల్ పరిధిలోనికి రప్పించి మునిసిపల్ ఎడ్యుకేషనల్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలి. జీ. ఓ ఎం. ఎస్ నంబర్ 117 ద్వారా ప్రాధమిక పాఠశాలలోని 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం ద్వారా గత మూడు సంవత్సరాలుగా 45 లక్షల విద్యార్థుల నుండి సుమారుగా 37 లక్షల కుతగ్గిపోయింది. కావున ఈ జీ. ఓ ను రద్దు పరచి ప్రాధమిక పాఠశాలల బలోపేతానికి సహకారం చేయాలి. బదిలీలు పదోన్నతులు వెంటనే చేపట్టాలి. యాప్ ల భారం తగ్గించి ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపి ఎం.టి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెన్నెడీ బాబు గొల్లపల్లి కోరారు.

## ప్రైవేటు పాఠశాలల ఆగడాలు మీతి మీరి పోతుంది

- సామాన్య కుటుంబాలకు ఫీజులు భారం తగ్గించాలి
- నిర్దేశించిన విధానాలను ప్రవేట్ పాఠశాలలు పాటించాలి
- పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ విక్రయించరాదు
- మామూళ్లకు తలొగ్గి చోద్యం చూస్తున్న జిల్లా విద్య శాఖ అధికారులు
- తాడేపల్లి విజయకుమార్ ఆరోపణ



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** గురువారం ఉదయం రాజ మహేంద్రవరం స్థానిక రాజేం ద్రనగర్ లో అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యాలయంలో విద్యా ర్థులతో సమావేశం నిర్వహిం చడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తాడేపల్లి విజయకుమార్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో యదేచ్ఛగా ప్రైవేటు పాఠశాలల ఆగడాలు మీతి మీరు పోతున్నాయని ప్రభుత్వం నిర్దేశించిన విధానాలను ప్రవేట్ పాఠశాలలు పాటించట్లేదని నూతన విద్యా సంవత్సరం నేటి నుండి ప్రారంభమవుతుందని అయితే పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ విక్రయించరాదని దీన్ని కచ్చితంగా అమలు చేయవలసిన బాధ్యత జిల్లా ఉన్నత అధికారులది అని విద్యా అధికారులకు ఇవేమీ తెలియదా లేకపోతే అన్నీ తెలిసిన మామూళ్లకు తలొగ్గి చోద్యం చూస్తున్నారా అని ప్రశ్నించారు, వాస్తవానికి మార్కెట్లో ఉన్న ధరల కంటే ఎక్కువగా విక్రయిస్తున్నారని ఇప్పటికే ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న సామాన్య మధ్యతరగతి కుటుంబాలకి ఫీజులు అధికం గా వసూలు చేస్తున్నారని పుస్తకాలు యూనిఫార్మ్ కూడా అదే పాఠశాలలో కొనాలని ఒత్తిడి తెస్తున్నారని దీని వల్ల వారికి మరింత గుదిబండల తయారవు తుందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే ఉన్నతాధికారులు కలగజేసుకొని ప్రవేటు పాఠశాలల జరుగుతున్న దందానికి అడ్డుకట్ట వేయకపోతే అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని ఉద్యమిస్తామన్నారు.

## వాసవిక్లబ్స్ టిటిటి డబ్ల్యూ ఎస్‌లో

### ఇంటర్నేషనల్ డైరెక్టర్ మానేపల్లి రమేష్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వారు సికింద్రాబాద్ లో రెండు రోజుల పాటు ట్రైన్ ది ట్రైనర్స్ వర్క్ షాప్ నిర్వహించారు. గోదావరి జిల్లాల నుండి ఈ వర్క్ షాప్ లో పాల్గొని శిక్షణ తీసుకొన్న వాసవియన్. మానేపల్లి ఆర్ ఆర్. రమేష్ కు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వాసవియన్ రవిచంద్రన్, చైర్మన్ వాసవియన్. సుదర్శన్, పైలట్ ఫాకల్టీ వాసవియన్. గంప నాగేశ్వరావు ల చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు, ఈ సందర్భంగా వి215ఎ జిల్లాలో పలువురు నాయకులు వాసవియన్స్ ప్రకాష్, రాజేష్, సతీష్, లక్ష్మి నారాయణ, పలువురు సభ్యులు తదితరులు ఈ సందర్భంగా మానేపల్లి రమేష్ కు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ప్రజాపనుల శాఖ అధికారులతో

### ఎమ్మెల్యే గొల్లపల్లి సమావేశం



**యానం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజాపనుల శాఖ పరిది లో ఉన్న కొన్ని సమస్యలు కోసం అధికారులుతో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా రోడ్డు ఇరుపక్కలా ఉన్న అనేక రకాల మొక్కలు , పొదలు అధికమొత్తంలో పెరిగిపోవడం వల్ల ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా స్కూల్ జోన్ లో ఉన్న కొన్ని ఏరియా లో జంగిల్ ఎక్కువ ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అయ గ్రామాల ప్రజలు తెలపడం జరిగిందని,వెంటనే వాటికి తొలగించే ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యకు తీసుకోవాలి అని ఆదేశాలు జారీచేయడం జరిగింది.అదేవిధంగా యానాం పట్టణ పరిదిలో ఉన్న డ్రెయిన్లను శుభ్రం చేసి వర్షాలు కురిసే సమయంలో వర్షము నీరు వల్ల రోడ్లు మునిగిపోవడం జరుగుతుందని వెంటనే పనులు పూర్తి చేసి పరిష్కరించాలి అని అధికారులకి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దరియలతిప్ప ఐ లాండ్ నంబర్ 3 లో దళితులు కి ఇచ్చిన సొసైటీ భూములు వరద ఉధృతి ప్రభావం వల్ల ముంపుకు గురౌతున్నాయి అని ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి ఆదేశాలు జారీచేయడం జరిగింది.ఈ సమావేశంలో ప్రజాపనులు శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రశేగరన్ మరియు పితాని భాస్కర్, భగవాన్, బొడ్డు ప్రసాదు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ జూన్/14/2024

04

www.viswamvoice.com


## పాలు కల్తీ చేస్తే కఠిన చర్యలు

### ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సుబ్బారావు

### సర్పవరంలో శ్రీ అన్నపూర్ణ మిల్క్ సప్లై పై ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ






**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** పాలు కల్తీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆహార కల్తీ నిరోధక శాఖ ఆఫీసర్ సుబ్బారావు హెచ్చరించారు. స్థానిక సర్పవరం గ్రామంలో శ్రీ అన్నపూర్ణ మిల్క్ సప్లై పై పాలలో కల్తీ జరుగుతుందని వినియోగదారుల ఫిర్యాదు మేరకు ఫుడ్ అండ్ సేఫ్టీ ఆఫీసర్ సుబ్బారావు గురువారం తనిఖీలు నిర్వహించి వెన్న శాతం వచ్చే మిషన్లో చెక్ చేసి, ఆవు పాలు ,గేద పాలు పరీక్షించి, లేబరేటరీకి పంపించారు. అనంతరం అపరశుభ్రంగా ఉన్న సప్లై కేంద్రాన్ని, పాలల్లో పడిన ఈగలను అది కారులు గుర్తించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వినియోగదారులు పాలు కోనేట ప్పుడు వాటి రంగు, రుచి గుర్తించాలని అలాగే పాలలో కల్తీ చేసేటప్పుడు ఏ రకమైన అనుమానం వచ్చినా వెంటనే కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ పైడా వారి వీధిలో ఉన్న ఫుడ్ అండ్ సేఫ్టీ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఇప్పుడు తనిఖీ చేసిన పాలను ల్యాబ్ లో టెస్టకు పంపడం జరిగిందని రిపోర్ట్స్ లో కల్తీకి పాల్పడినట్లు వస్తే చట్టపరంగా కేసులు పెడతామని ప్రజా ఆరోగ్యమే మాకు ముఖ్యమన్నారు.

## భద్రతా బలగాలే టార్గెట్ !

### మావోలు అమర్చిన 58 బూబీ ట్రాప్స్ స్వాధీనం







**భద్రాద్రికొత్తగూడెం , విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులు అటవీ ప్రాంతంలో అమర్చుతున్న బూబీ ట్రాప్స్ ఆదివాసీలకు ప్రాణసంకటంగా మారుతున్నాయి. తెలంగాణ – ఛత్తీస్ ఘడ్ సరిహద్దు ప్రాంతమైన పూసుగుప్ప అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసీలు తాము అడవిలోకి వెళ్లాలంటే మావోలు పెట్టిన మందుపాతరల వల్ల ప్రాణహనీ వుందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సందేహం వున్న అటవీ ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించగా బూబీ ట్రాప్స్ బయటపడ్డాయి. మావోలు గుంతలు తవ్వి ఏర్పాటు చేసిన 58 బూబీ ట్రాప్స్ నుండి 3350 పదునైన కడ్డీలను తొలగించి పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ – ఛత్తీస్ ఘడ్ సరిహద్దు ప్రాంతాల్లో నివసించే అమాయకపు ఆదివాసీ ప్రజలు మావోయిస్టుల దుశ్చర్యల వల్ల నిత్యం బిక్కు బిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారని, ఆదివాసీలు, జంతువులు సంచరించే ప్రాంతాలలో మావోలు అమర్చిన మందుపాతరలు , బూబీ ట్రాప్స్ వల్ల ఇప్పటికే చాలా మంది ప్రాణాలు కోల్పోయారని, తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు ఆరోపిస్తున్నారు.

## నేటితరం పిల్లల విషయంలో తల్లితండ్రులు మారాలి

### ఇకనైనా మేలుకోకపోతే..!?




**మలాపురం టౌన్ విశ్వం వాయిస్న్యూస్ :** పిల్లలు చెడిపోవడానికి స్నేహితులు, ఫోన్లు, సోషల్ మీడియా 10% మాత్రమే కారణం.. కానీ 90% తల్లిదండ్రులే కారకులు...పిల్లలకి గారాబం మరీ శృతిమించితే మొత్తానికే నష్టం వస్తుంది..పిల్లల పట్ల మనం పాటిస్తున్న అజ్ఞానం, మూఢనమ్మకాలు, స్వార్థం, అతి ప్రేమనే వారిని చాలా వరకు బద్దకస్తుల్ని చేస్తుంది, వారిని నాశనం చేస్తుంది.చిన్నతనం నుండి వాళ్ళు ఏది అడిగినా కాదనకుండా కొనిస్తాం.అవసరం లేకపోయినా మొబైల్ కొనివ్వడం (ఇంటర్ పూర్తయ్యే వరకు మొబైల్ అవసరం లేదు), అబ్బాయిలకైతే బైక్ కొనివ్వడం ( మైనర్లకు ) లాంటివి మన స్థాయికి మించి కోరికలు తీరుస్తాం. అంతేకాక మనలో చాలామంది చిన్న పిల్లలకు ఏడుస్తున్నప్పుడల్లా మొబైల్ వారి చేతికిస్తుంటారు. దీనివల్ల చిన్నతనం నుంచే పిల్లలు పూర్తిగా దానికి బానిసలవుతారు.అదే మనం చేస్తున్న పెద్ద తప్పు. ఇప్పటితరం 70% పిల్లలు తల్లిదండ్రుల కారు, బండి తుడవమంటే తుడవరు. మంచి నీళ్ళు, పాలు, కిరాణా సరుకుల కోసం బయటికి వెళ్ళమంటే వెళ్లరు. లంచ్ బ్యాగ్ లు, స్కూల్ బ్యాగులు శుభ్రం చేసుకోరు. కనీసం ఇంటి దగ్గర చిన్న చిన్న పనులలో సహాయం చేయరు.రాత్రి 10 గంటల లోపు పడుకుని, ఉదయం ఆరు లేదా ఏడు గంటల లోపు నిద్ర లేవమంటే లేవరు. గట్టిగా మాట్లాడితే ఎదురుతిరగబడి సమాధానం చెబుతారు. తిడితే వస్తువులను విసిరి కొడతారు.. ఎప్పుడయినా దాచుకోమని డబ్బులు ఇస్తే మనకు తెలియకుండా ఐస్ క్రీమ్ లు, కూల్ డ్రింక్ లు, నూడుల్స్ ప్యాకెట్లు, ఫ్రెండ్స్ కి పార్టీలు, ఫ్రెండ్స్ కోసం గిఫ్ట్ లు కొనుగోలు చేస్తుంటారు.కొంతమంది ఆడపిల్లలు అయితే తిన్న కంచం కూడా కడగరు..కనీసం ఇల్లు ఊడ్చరు..ఇక వంట సంగతి సరేసరి. ఇకనైనా పిల్లలకు అతి గారాబం చేయకుండా..వారితో మంచిగా మాట్లాడి, మన ఆర్థిక పరిస్థితులు కష్ట నష్టాల గురించి వారికి వివరిస్తూ.. భాధ్యతలు గుర్తుచేసి, నేటి సమాజంలో ఎలా బ్రతకాలి అనే విషయాన్ని వాళ్ళకి అర్థమయ్యే విధంగా చెప్పే ప్రయత్నం చేయాలి.అప్పుడే మనం ఊహించిన స్థాయిలో వాళ్ళను చూడగలం.

### అందరినీ అభివృద్ధి కార్యక్రమాలలో

## భాగస్వామ్యం చేస్తాం

### కిమ్స్ సహకారంతో హాస్టల్ బాత్ రూమ్స్‌కి హంగులు

### ఆరోగ్య రాజమండ్రిపై దృష్టి పెడతాం

### ప్రతివార్డులో మాజీ కార్పొరేటర్లు, నాయకులు పనుల పరిశీలన

### హాస్టల్స్ సందర్శనలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** బిసి, ఎస్సీ హాస్టల్స్ లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించి కిమ్స్ యాజమాన్యంతో చర్చించి హాస్టల్ బాత్ రూమ్స్ బాగుచేయిస్తున్నామని సిటీ ఎమ్మెల్యే అదిరెడ్డి శ్రీనివాసు చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిచాక ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జి పనులు, నగరంలో అభివృద్ధి పనులు పరిశీలించిన తాను హాస్టల్ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గమనించి హాస్టల్స్ సందర్శించినట్లు చెప్పారు . వైజంక్షన్ హాస్టల్ ని అనంతరం గణేష్ చౌక్ లోని హాస్టల్ ని కూడా గురువారం ఉదయం ఆయన సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ వైజంక్షన్ హాస్టల్ ని తన తండ్రి ఆదిరెడ్డి అప్పారావు ఎమ్మెల్సీ గా ఉండగా నిధులు సమకూర్చి ఆధునిక భవనంగా తీర్చిదిద్దారని చెప్పారు. అయితే ఇక్కడ బాత్ రూమ్స్ అసౌకర్యంగా మారిపోతే కనీసం గడిచిన ఐదేళ్లలో బిసి వర్గానికి చెందిన మార్గాని భరత్ రామ్ ఎంపీ గా ఉండికూడా కనీసం పట్టించుకోలేదని, అలాగే బిసి మంత్రిగా ఉన్న చెల్లుబోయిన వేణు కూడా ఇక్కడి పరిస్థితులపై శ్రద్ధ వహించలేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఫలితంగా ఇక్కడి బిసి బిడ్డలు అనారోగ్యం పాలవుతున్నారని అందుకే ఒక బిసి బిడ్డగా ఇక్కడకు వచ్చానని చెప్పారు. ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ అభివృద్ధి పనులు చేపట్టడానికి సమయం పడుతుందని భావించి, ఇప్పటికే పేద ప్రజలకు వైద్య సేవల విషయంలో ఎంతో శ్రద్ధ చూపిస్తున్న కిమ్స్ యాజమాన్యాన్ని సంప్రదించి, సహకరించాలని కోరానని చెప్పారు. కోరిందే తడవుగా ఇక్కడ ఉన్న 30బాత్ రూమ్స్ ని బాగుచేయించి టైల్స్ వేసి, నీటి సరఫరాకు పైప్ లైన్ కూడా వేయించడానికి ముందుకొచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. అదేవిధంగా గణేష్ చౌక్ లోని హాస్టల్ లో కూడా 16బాత్ రూమ్స్ బాగుచేయిస్తున్నారని, మొత్తం రెండు చోట్లా 46బాత్ రూమ్స్ కిమ్స్ యాజమాన్యం బాగుచేయిస్తోందని అన్నారు. కిమ్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా అభివృద్ధి కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలను, వ్యాపార వేత్తలను భాగస్వామ్యం చేస్తామని ఆయన చెప్పారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్, రివర్ ఫ్రంట్ , ఇంటర్నేషనల్ స్విమ్మింగ్ పూల్, గోదావరి ఘాట్ ల పరిశుభ్రత వంటి విషయాలపై ఐదేళ్ల ప్రణాళిక తయారు చేయాలనే దానిపై నగరపాలక సంస్థ కమిషనర్ తో చర్చించనున్నట్లు ఆయన చెప్పారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి తరపున ఎన్నికల్లో ఆరోగ్య రాజమండ్రి గురించి ఇచ్చిన హామీలో భాగంగా వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజి వ్యవస్థపై దృష్టి పెడతామన్నారు. డీసిల్ట్, మేజర్ డ్రైన్స్ లో సిల్ట్ తీసే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచిస్తామన్నారు. అలాగే వాంబే గృహాలను ఒక క్లస్టర్ గా తీసుకుని ఎం హెచ్ ఓ తో చర్చిస్తామని ఆయన తెలిపారు. ఆరోగ్య రాజమండ్రి అంశంపై శుక్రవారం సమీక్షిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు చెప్పారు. అలాగే శుక్రవారం నుంచి ప్రతి వార్డులో తమ పార్టీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు ప్రతి రోజూ ఉదయం ఆరుగంటలకే వార్డుల్లో తిరుగుతూ శానిటరీ ఇనస్పెక్టర్లు, పారిశుధ్య కార్మికులతో తిరిగి పనులు సక్రమంగా చేసే విధంగా చూస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు చెప్పారు. 72వేల మెజార్టీ ఇచ్చిన బాధ్యతతో చాలా కార్యక్రమాలు చేపడతామని అయన ప్రకటించారు. మరోసారి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కూటమికి అనుకూలంగా ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని, అందుకు అనుగుణంగా చాలా పనులు చేయాల్సి ఉందని, ఇలాంటి సమయంలో వైసిపి వారిపై దాడులు చేయాల్సిన అవసరం ఏముందని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాగా బాలుర బీసీ వసతి గృహం ఎదురుగా చేపట్టిన హాస్పిటల్ నిర్మాణం పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు, మాజీ కార్పొరేటర్లు, ఇంచార్జ్ లు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## అక్రమ నిల్వపై విజిలెన్స్ అధికారుల ఉక్కుపాదం


### విశ్వసనీయ సమాచారంపై విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులతో కలిసి తనిఖీ 52 బస్తాలలో సుమారు 2645 కేజీల పిడియస్ బియ్యం గుర్తింపు



**కొత్తపేట రావులపాలెం జూన్ 13. విశ్వం వాయిస్ న్యూస్:** డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రావుల పాలెం మండలములోని రావులపాడు గ్రామములోని ఖాళీ స్థలం నందు పి.డి.ఎస్ (చౌక బియ్యం) అక్రమ నిల్వకు సంబంధించిన విశ్వసనీ య సమాచారంపై మా బృందం విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ మరియు సివిల్ సప్లయ్స్ అధికారులతో కలిసి తనిఖీ చేయగా 52 బస్తాలలో సుమారు 2645 కేజీల పి డి యస్ బియ్యంను గుర్తించటమైనది.సదరు పి.డి.ఎస్(చౌక బియ్యం)ను సత్తి సతీష్,తండ్రి దొరయ్య వారు తణుకు పరిసర ప్రాంత గ్రామములలోని మోటార్ సైక్లిస్ట్ ల నుండి కిలో రూ.20/-లకు కొనుగోలు చేసి,అదే బియ్యాన్ని కిలో రూ.22/-లకు ఆలమూరు, జొన్నాడ పరిసర ప్రాంత ఇటుక బట్టీ కార్మికులకు విక్రయిస్తున్నారు.సదరు బియ్యంకు సంబందించి ఎటువంటి బిల్లులు లేనందున సివిల్ సప్లయ్స్ అధికారులు, రావులపాలెం వారు సుమారు రూ1,28,347/-లు విలువ గల 2645 కేజీల పి.డి.ఎస్(చౌక బియ్యం)ను మరియు ఎలక్ట్రానిక్ తూకం యంత్రంను సీజ్ చేసి 6-ఏ క్రింద కేసు నమోదు చేసి,పి డి యస్ బియ్యాన్ని అక్రమముగా కొనుగోలు చేసి,అమ్మకము చేస్తున్న సత్తి సతీష్ మరియు సంబందిత వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు కొరకు సిఫారసు చేయటమైనది ఈ సందర్భముగా ఎస్.పి. కె.ఎస్.ఎస్.వి.సుబ్బారెడ్డి, ఐ.పి.ఎస్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్. ఎన్ఫోర్స్మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పి.డి.ఎస (చౌక బియ్యం) అక్రమ నిల్వలు,అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుంది అని, ఎవ్వరైనా పి.డి.ఎస్(చౌక బియ్యం) కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తుల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలిపియున్నారు.ఈ తనిఖిలలో విజిలెన్స్ అధికారులు నాగ వెంకటరాజు, నవీన్ కుమార్,లోవరాజు, కిశోర్, సి.ఎస్.డి.టి, ఎస్.కె.అలిషా తదితరులు పాల్గొన్నారు.

### పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సు

## అడ్మిషన్స్ గడువు పెంపు




**రాజానగరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీ ద్వారా శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరం వారిచే పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సులో ప్రవేశాల దరఖాస్తులకు ఈనెల 30వ తేదీ వరకు గడువు పొడిగించా మని వీసీ ఆచార్య కె పద్మరాజు తెలిపారు. మంగళవా రం దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పీజీ డిప్లొమా ఇన్ యోగా వన్ ఇయర్ పార్ట్ టైమ్ కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నా మన్నారు. దీనికి సంబంధించిన అడ్మిషన్స్ గడువును 30వ తేదీ వరకు పొడిగిం చామన్నారు. ఆలస్య రుసుముతో జూలై 8వ తేదీ వరకు ప్రవేశ దర ఖాస్తులు స్వీకరిస్తారని తెలియజేశారు. నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాంగణంతో పాటు శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరంలో 50 సీట్లు చొప్పున కోర్సును అందిస్తున్నామ న్నారు. ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన స్త్రీ, పురుషులు పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్య ర్థులు పొడిగించిన తేదీలలోపు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్సైట్ ను సంప్రదించాలని తెలియజేసారు.

## అధికారం ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు చేస్తే ప్రజలు మరలా ఛీకొట్టే రోజులు వస్తాయి ఆగని టీడీపీ అరాచకాలు



**కొత్తపేట రావులపాలెం జూన్ 13 విశ్వం వాయిస్ న్యూస్:** రావులపాలెం మండలం కేతరాజుపల్లి గ్రామంలో గతంలో వైసీపీ తరపున వార్డ్ మెంబర్ గా పోటీ చేశారనే అక్కసుతో శీలం లోవలక్ష్మి ఇంటిలో ఒంటరిగా ఉన్న సమయంలో స్థానిక టీడీపీ నాయకులు కాసా విద్యాసాగర్ ఆయన సోదరులు మరియు కుటుంబసభ్యులతో కలిసి భౌతిక దాడికి పాల్పడ్డారు. ఇంట్లో సామానులు ధ్వంసం చేసి ఆమెను గాయపరిచారు. పైపెచ్చు టీడీపీ వారిపై వైసీపీ దాడులు అని పోలీస్ కంప్లైంట్ ఇవ్వడం గ్రామస్తులను విస్మయానికి గురిచేసింది. విషయం తెలుసుకున్న కొత్తపేట నియోజకవర్గ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి కొత్తపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు చికిత్స పొందుతున్న బాధిత వైసీపీ నాయకురాలిని పరామర్శించి ధైర్యం చెప్పారు.టీడీపీ నాయకుల ఆగడాలకు అంతు పొంతూ లేకుండా పోతుంది అని,సాటి బీసీ మహిళ వైసీపీ తరపున పోటీ చెయ్యకూడదా? చేస్తే ఇలా దాడులకు పాల్పడతారా అని అన్నారు. అధికారం ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు చేస్తే ప్రజలు మరలా ఛీకొట్టే రోజులు వస్తాయని, వాళ్ళు అన్ని గమనిస్తారని గుర్తెరిగి ప్రవర్తించాలి అని, ఇలాగే పులిదిండి గ్రామంలో వై.సి.పి కార్యకర్త ముండెల్లి నాగరాజు అనే యువకుడిపై బీరుసీసాతో దాడిచేసి తలపై గాయపరిచారని,ఇలాంటి వికృతక్రీడలు తగ్గించుకుని ప్రజలకోసం పని చెయ్యాలని హితవు పలికారు.కార్యకర్తలకు అండగా ఉంటామని చిర్ల జగ్గిరెడ్డి భరోసా కల్పించారు.



# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ సంతకం చేసిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

**- ఏ పి రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు,ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అప్రజా స్వామికం గా,రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి నల్ల చట్టాన్ని రద్దు చేస్తూ రెండవ సంతకం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రముఖ న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలోని ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా ప్రమాదకరంగా పరిణమించిన,రాజ్యాంగ మౌలిక సూత్రాలకి విరుద్ధంగా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను (ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ) రద్దు చేస్తామని ఎన్నికల ప్రచారం మరియు మానిఫెస్టోలోనూ ప్రకటించిన చంద్రబాబు...ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నా రన్నారు.మొన్న జరిగిన ఎన్నికల్లో సైతం ప్రజలు తమ ఆస్తులను కాపాడుకోవాలని, ల్యాండ్ టైటిల్ యాక్ట్ లాంటి నల్ల చట్టాలను రద్దు చేయాలని, ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదని ప్రజల్లో ఏర్పడిన భయం జగన్మోహన్ రెడ్డిని అతి ఘోరంగా ఓడించడానికి ఒక ఆయుధంగా సహకరించింది.జగన్ సర్కార్ అరాచక పాలనకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక నిదర్శనం అని ముప్పాళ్ళ ఉద్ఘాటించారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన న్యాయవాదులు, రైతు సంఘాలు, ప్రజా సంఘాల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందడుగు వేయడం అభినందనీయమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే లాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేస్తానని ఎన్నికల ప్రచారం సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చి.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలి సంతకం డీఎస్సీ పైన.. రెండవ సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తూ పెట్టడం పట్ల రైతు సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రజలు, న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి బాటలో నడిపించేందుకు నాలుగోసారి ముఖ్యమం త్రిగా బాధ్యతలు చేపట్టిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు ముప్పాళ్ళ సుబ్బారావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా...ప్రజా రంజక పరిపాలన సాగించాలని.. అన్ని రకాలుగా ధ్వంసమైన వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టాలని..ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ముప్పాళ్ళ ఆకాంక్షించారు.

# ఉపాధి కూలీలకు 150 రోజులు పనిదినాలు కల్పించాలి

**- కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలి**
**- సిపిఐ ఎటపాక మండల శాఖ డిమాండ్**



**ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ :** ఉపాధి హామీ కూలీలకు కుటుంబానికి 150 రోజులు పనిదినాలు కల్పించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి , గన్నవరం ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎటపాక మండలంలోని గన్నవరం గ్రామంలో గురువారం ఉపాధి పని ప్రదేశాన్ని ఆమె సందర్శించారు. అక్కడ కూలీలతో కాసేపు ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఒక కుటుంబానికి ఏడాదికి 100 రోజులు పనిదినాలు మాత్రమే కల్పించడంతో కుటుంబంలో పనిచేసే నలుగురు పనికి వెళితే నెల రోజుల్లోనే పనిదినాలు పూర్తవుతున్నాయని పేర్కొన్నారు. గతంలో అధికారులు ఈ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి 150 రోజులు పని కల్పిస్తామని చెప్పారన్నారు. కానీ ఇప్పుడు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు ఇచ్చిన గ్రామాల వారికి మాత్రమే 150 రోజుల పని అంటూ మిగతా చోట్ల 100 రోజుల పని మాత్రమే కల్పిస్తున్నారని , మిగతా ప్రాంతాల వారికీ కూడా 150 రోజులకు పని దినాలు పెంచాలని అన్నారు. దీంతో జాబ్ కార్డ్ కి కేటాయించిన పని దినాలు లేకపోవడంతో వారు ఉపాధి కోల్పోతున్నారని , గత ఏడాది గోదావరి వరదలు , పంటలకు వైరస్ సోకి దెబ్బతిని రైతులు నష్ట పోయారని , దీంతో రైతులు వ్యవసాయం చేయడానికి ముందుకు రావడం లేదని , రైతు పని లేక పోవడంతో పనులు లేక ఇంటి వద్దనే ఉండాల్సి వస్తుందన్నారు. పని దినాలు ఎక్కువ రోజులు కల్పిస్తే కూలీలకు మేలు జరుగుతుందన్నారు. అందువల్ల పోలవరం బ్యాక్ వాటర్ వలన పంటలు వేయలేని , అదును దాటి వేసినా పంటలు పండక పనులు లేని ఈ పరిస్థితిలో ఈ నాలుగు మండలాల వారందరికీ తక్షణమే పని దినాలు 150 రోజులకు పెంచాలని అంతే కాకుండా నూతనంగా వివాహమైన వారికి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా జాబ్ కార్డులు ఇవ్వాలని కోరారు. కూలీలకు పనిముట్లు అందజేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం భద్రమ్మ , ఎంపిటిసి కంటే రాజు , మాజీ ఎంపిటిసి ముత్తయ్య , గడ్డం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# భరత్ రామ్ నీఅవినీతి పనులకు మూల్యం చెల్లించక తప్పదు

**- అయినా సొంత డబ్బులతో పాత, కొత్త శిలాఫలకాలు పెట్టించాం**
**- ఆనాడు చెప్పు చూపించావు .. అందుకే ప్రజలు నీకు బుద్ధి చెప్పారు**
**- ప్రజలకు నమ్మకం ఉండబట్టే వాసుకి 70వేలకు పైగా మెజార్టీ ఇచ్చారు**
**- మెయిన్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ డబ్బు నీచేత కక్కిస్తాం**
**- నీవు చేసినవన్నీ పనికిమాలిన పనులే ..ఈట్ స్ట్రీట్ పేరుతో అరాచకాలు**
**- అవినీతి పనులకు మూల్యం చెల్లించక తప్పదు**
**- భరత్ రామ్ తీరుని ఎండగడుతూ మాజీ ఎమ్మెల్సీ అదిరెడ్డి అప్పారావు హెచ్చరిక**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** అవినీతి అక్రమాలకు కేరాఫ్ ఎడ్రెస్ గా మారి, ఇన్నాళ్లూ నీవు చేసిన అరాచకాలకు తగిన మూల్యం చెల్లించక తప్పదని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు హెచ్చరించారు. కేరక్టర్, సంస్కారం లేని నీవా మాకు చెప్పేది అని నిలదీశారు. మోరంపూడి ఫ్లయ్ ఓవర్ బ్రిడ్జి దగ్గర మాజీ ఎంపీ మురళీ మోహన్ హయాంలో, అలాగే భరత్ హయాంలో వేసిన శిలాఫలకాలను సొంత డబ్బులతో పెట్టిన సందర్భంగా అక్కడ ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆదిరెడ్డి అప్పారావు, జనసేన రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు తదితరులతో కలిసి మాట్లాడుతూ రెండు శిలాఫలకాలు నిశితంగా చూపించారు. ఎవరైనా చేపట్టిన అభివృద్ధి పనులను తర్వాత వచ్చినవాళ్లు కొనసాగించడం, ముందు వేసిన శిలాఫలకాలను ఉంచడం సహజమని అయితే మురళీమోహన్ హయాంలో వేసిన శిలాఫలకాన్ని పక్కన పారెయ్యడంతో తమ పార్టీకి చెందిన వాసిరెడ్డి బాబీకి బాధ కల్గించిందని, దాంతో కొత్త శిలాఫలకాన్ని అతడి అనుచరులు కోపంతో పగులగొట్టారని ఆయన గుర్తుచేసారు. అయినా ఇది మంచి పద్ధతి కాదని చెప్పి, రెండు శిలాఫలకాలు సొంత డబ్బులతో ఇక్కడ పెట్టేలా చేశామని ఇది తమ సంస్కారానికి నిదర్శనమని ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. “భరత్ నీకు సంస్కారం అనేది లేదు పెద్దల పట్ల బీగౌరవం లేనే లేదు అందుకే సుబ్రహ్మణ్య మైదానంలో నిర్వహించిన సభలో నన్ను ఉద్దేశిస్తూ చెప్పు చూపించావు. అదే సభలో నీ పక్కన ఉన్న కొడాలి నాని కూడా ఏదో విమర్శ చేసాడు ... నాని, నువ్వు కూడా ఎన్నికల్లో మట్టి కరిచారు’ అని ఆదిరెడ్డి అప్పారావు చురకలంటించారు. నీ తండ్రి నీకు సంస్కారం నేర్పలేదేమో... నేను మా అబ్బాయికి నేర్పాను అని ఆయన అన్నారు. “భరత్ గుర్తు పెట్టుకో నువ్వు చేసిన పనులన్నీ కూడా డెవలప్‌మెంట్ కాదు... కరప్షన్ కోసం చేసినవే. అందులో ఏ ఒక్కటీ కూడా ప్రజలు అంగీకరించలేదు.. అందుకే మా అబ్బాయికి 72 వేలు మెజార్టీ ఇచ్చారు. ఇది రాజమండ్రి సిటీ నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోయే మెజార్టీ. గతంలో ఎవరికీ ఇంతటి మెజారిటీ రాలేదు’ అని ఆదిరెడ్డి అప్పారావు పేర్కొన్నారు. ప్రజలు అంగీకరించిన పనులే మనం చేయాలన్నారు. మా హయాంలో మంజూరై టెండర్లు పిలిచి పనులను కూడా ముట్టుకోడానికి కూడా భరత్ అంగీకరించలేదని ఆయన వాపోయారు. “బీసీ వాడివి అయ్యి ఉండి బీసీ హాస్టళ్ల నిర్మాణానికి వచ్చిన డబ్బులు వెనక్కి వెళ్లిపోతే చూస్తూ ఊరుకున్నావు కానీ... తిరిగి రాబట్టే ప్రయత్నం చేయలేదు. సంక్షేమం, డెవలప్‌మెంట్ చూడాలి... కానీ నువ్వు చేసిన దానిని ఎవరూ కూడా డెవలప్‌మెంట్ అనడం లేదు. బాలికల హాస్టల్ దగ్గర ఈట్ స్ట్రీట్ పెట్టి అరాచకానికి తెరతీసావు. బ్లేడ్ బాచ్, గంజాయి బ్యాచ్ లతో హడలెత్తించి, సాంస్కృతిక రాజధాని రాజమండ్రికి మచ్చతెచ్చావు. మెయిన్ రోడ్డు మధ్యలో సెంట్రల్ లైటింగ్ పెట్టి లక్షలాది రూపాయలు తగలేశావు.. వాటిని ఏర్పాటు చేయడం ఎందుకు... తీయడం ఎందుకు..? ఆ డబ్బులు నీచేత కక్కిస్తాం. సిటీ ప్లానింగ్ విభాగంలో నీ వెనుక ఉన్న నీ అనుచరులు ఎంత అవినీతికి పాల్పడ్డారో ఆ చిట్టా అంతా బయటకు తీస్తాం. ఆవ భూమి విషయంలో నువ్వు ఎంత అవినీతికి పాల్పడ్డావో ఆధారాలతో రెఢీ చేశాం. ఏ అవినీతికీ పాల్పడని మాపై ఎలాంటి ఆధారాలు లేకుండానే జైల్లో పెట్టించావు.... త్వరలోనే నువ్వు జైలుకు పోయే రోజులు దగ్గరో ఉన్నాయి చూసుకో’ అని ఆదిరెడ్డి అప్పారావు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అత్తి సత్యనారాయణ మాట్లాడుతూ రాజకీయాల్లో ఆదిరెడ్డి కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యకర్తలు ఆవేశంతో చేసిన పనిని సరి చేయడమే అందుకు నిదర్శనమన్నారు. ఈ విధానం వైకాపా వారికి చెంప పెట్టన్నారు. నగర ప్రజలంతా ఆదిరెడ్డి కుటుంబం వైపు ఉన్నారని తాము మొదటి నుంచి చెబుతున్నామని, అది ఈ ఎన్నికల్లో నిరూపితమైందన్నారు. మాజీ ఎంపీ భరత్ రామ్ వ్యాఖ్యలు చూస్తుంటే నవ్వేస్తోందన్నారు. అధికార మధంతో భరత్ రామ్ చేసిన పనులను ఎవరు మరచిపోరన్నారు. కాగా పునరుద్ధరించిన రెండు శిలాఫలకాలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సందర్శించి క్రమ శిక్షణకు తెలుగుదేశం పార్టీ పెట్టింది పేరన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు వారి వెంట ఉన్నారు.

# పాఠశాలలకు సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ
# ఎంఈఓ టి.కుశలోవ దొర



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** 2024- 25 విద్యా సంవత్సరానికి గాను మండలంలో 55 పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు మండల విద్యాశాఖఅధికారి టి కుశలోవ దొర తెలిపారు. గురువారం కోరుకొండ విద్యాశాఖ కార్యాలయం నుండి సమగ్ర శిక్షణ సిబ్బంది ద్వారా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పుస్తకాలు అందజేయడం జరిగిందన్నారు. మండలంలో 14 ఉన్నత పాఠశాలలు, ఐదు ప్రైమరీ ప్రైమరీ పాఠశాలలు, 36 ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 6,112 మంది విద్యార్థిని విద్యార్థులకు 44730 నోటు పుస్తకాలు,38418 గ్రాఫ్ నోట్ పుస్తకాలు,2398 పాఠ్య పుస్తకాలు అందజేయడం జరిగిందన్నారు. ఏడో తరగతి విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు రావాల్సి ఉందన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటి పుస్తకాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షణ సిబ్బంది, క్రాఫ్ట్ మరియు ఆర్ట్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గొల్లపల్లి నీ కలిసిన ఏ ఈ మూర్తి

**యానం, విశ్వం వాయిస్ న్యూస్ :** వారం క్రితం పుదుచ్చేరి యానాం ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ లో జూనియర్ ఇంజనీర్ గా పనిచేస్తూ అసిస్టెంట్ ఇంజినీర్ గా పదోన్నతి పొందిన ముగ్గాల మూర్తి ఈ రోజు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ నీ మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువ తో సత్కరించారు. ప్రస్తుతం వర్షా కాలం కావడం తో అకాల వర్షాలు కురిసి అవకాశం ఎక్కువ ఉన్నందున ఎక్కడ కూడా ప్రజలు కి ఇబ్బందులు లేకుండా పరిష్కరించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా కొన్ని గ్రామాలలో కనీసం కరెంట్ స్తంభాలు, వేసి నూతన లైన్ ఏర్పాటు చేసి లైట్లు వేయాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.

### పురుషోత్తపట్నంలో ప్రభుత్వ వైద్యాధికారి
# డాక్టర్ ఎన్ రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం జరిగింది. వాతావరణ మార్పుల వలన వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగిన సూచనలు సలహాలు ఇచ్చారు ఉచిత పరీక్షలు నిర్వహించి తగిన మందులు వారికి ఉచితంగా అందజేశారు కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎన్ రాజు, ఎం.ఎల్ హెచ్ పి రత్న, ఏఎన్ఎం పద్మ, ఆశాలు లక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సియం ముఖ్య కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన యం రవిచంద్ర









**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా యం.రవి చంద్ర గురు వారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈమేరకు రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకులో ఆయన సియం ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వేదపండితులు ఆయనకు దివ్య ఆశిస్సులు అందించారు.అనంతరం పలువురు అధికారులు,సిబ్బంది రవిచంద్రకు పుష్ప గుచ్చాలు అందించి శుభా కాంక్షలు తెలియజేశారు.తదుపరి ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.అంతకు ముందు టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్న,గుంటురు జిల్లా కలక్టర్ యం.వేణు గోపాల్ రెడ్డి,ఎస్పి తుషార్ గూడి,న్యాయశాఖ కార్యదర్శి సత్య ప్రభాకర్,ప్రోటోకాల్ డైరక్టర్ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి,సచివాలయ వివిధ విభాగాల అధికారులు,సిబ్బంది,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యాపురం బ్యాంకు వెబ్ సైట్ పునరుద్ధరణ ప్రారంభించిన జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కస్టమర్ల సౌకర్యార్థం పునరుద్ధరించిన వెబ్ సైట్ ను బ్యాంకు అఫీషియల్ పర్సన్ ఇంచార్జి కమిటీ చైర్ పర్సన్,జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కస్టమర్లకు అవసరమయ్యే సమాచారంను బ్యాంకు వెబ్ సైట్లో ఉంచినట్లు తెలియజేశారు.కమిటీ మెంబర్లు అయిన జిల్లా సహకార ఆడిట్ ఆఫీసర్ యమ్ జగన్నాధ రెడ్డి, డివిజినల్ సహకార అధికారి వారి కార్యాలయ అసిస్టెంట్ రిజిస్ట్రార్ టి కామరాజు, బ్యాంకు సెక్రటరీ కె. స్వరాజ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలలో
# ప్రతి శుక్రవారం పారిశుధ్య కార్యక్రమాలు

**కాకినాడ సిటీ :విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీలలో ఈనెల 14 వ తేదీన శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14 వ తేదీన జిల్లాలోని అందరు విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామ పంచాయతీలలో విధిగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని డి పి ఓ ఆదేశించారు.

# ఎస్. పి.ఆదేశాలమేరకు రౌడీ షీటర్స్‌కు కౌన్సిల్లింగ్





**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :**
డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పి ఎస్. శ్రీధర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పి ఎస్. ఖాదర్ బాషా పర్యవేక్షణలో ఎన్నికల అనంతరం ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు రౌడీ షీటర్స్ కు కౌన్సిల్లింగ్ నిర్వహించారు. గురువారం అమలాపురం డిఎస్పి మహేశ్వర రావు ఆధ్వర్యంలో అమలాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వీరబాబు , పోలీస్ స్టేషన్ సబ్- ఇన్స్పెక్టర్స్ వై.శేఖర్ బాబు, జి. హరీష్ కుమార్ మరియు కె . ఎమ్ జోషి సంయుక్తంగా అమలాపురం రూరల్ సర్కిల్ ఆఫీస్ వద్ద మరియు అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్ల పరిదిలో రౌడీ షీటర్స్ అందరికీ కౌన్సిల్లింగ్ ఇవ్వడం జరిగింది. ఎన్నికల అనంతరం ఎటువంటి, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించుటకు గాను, వీరు చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనకుండా, సత్ప్రవర్తన అలవర్చుకోవాలని, అలాకాకుండా చట్టాన్ని ఉల్లంఘించి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొన్నట్లయితే అర్హత ఉన్న వారిపై, నగర బహిష్కరణ, పిడి యాక్ట్ లు వారిపై అమలుపరచడం జరుగుతుందని రౌడీ షీటర్ లకు హెచ్చరించడం జరిగింది. అదేవిదంగా బుధవారం అమలాపురం టౌన్ పరిదిలో సైలెన్సర్ లేని వాహనాలపై తిరుగుతూ ప్రజా జీవనానికి ఇబ్బంది కలుగజేసిన వారిపై 5 కేసులు నమోదుచేసి వాహనాలను సీజ్ చేయడం జరిగినది. అదేవిదంగా ఇటువంటి చర్యలకు పాల్పడిన మిగిలిన వారిని సి.సి కేమెరాల ద్వార గుర్తించి వారి వాహనాలను సీజ్ చేయడమే కాకుండా వారిపై కేసులు నమోదుచేసి కటిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అమలాపురం డి ఎస్పి .మహేశ్వర రావు హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్ధులు, యువత మరియు ప్రజలు ఎవరైనాసరే ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడి క్రిమినల్ కేసులలో ఉన్నట్లు ఐతే వారికి భవిష్యత్తులో పాస్ పోర్ట్ మరియు పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికేట్ పొందడం ఇబ్బందికరముగా మారుతుందని, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఎవరైనా వాట్సాప్ గ్రూప్లో/సోషల్ మీడియా లో వివాదాస్పద మెసేజ్ ల కారణంగా శాంతి భద్రతలకు ఉల్లంఘన కలిగించేలా మెసేజ్లు పెడితే గ్రూప్ అడ్మిన్లు ఆ మెసేజ్ ను వాట్సాప్ గ్రూప్లో వెంటనే డిలీట్ చేసి ఆ వ్యక్తిని వెంటనే వాట్సాప్ గ్రూప్ నుండి తొలగించాలి. అలా చెయ్యని యెడల గ్రూప్ అడ్మిన్ మీద కూడా చర్యలు తీసుకోబడతాయి. అలాగే గ్రూప్ సభ్యులు ఎవరైనా వివాదాస్పదమైన మెసేజ్/ఆడియో/వీడియో లను ఇతర గ్రూప్ లకు పంపించిన/ఫార్వాడ్ చేసిన, మెసేజ్ లను తయారు చేసిన వారిని కూడా గుర్తించి వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలని .జిల్లా ఎస్ పి ఎస్ శ్రీధర్ తెలియజేశారు.జూ

## స్టూడెంట్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రభుత్వం విద్యార్థులకు అందజేస్తున్న స్టూడెంట్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని , వుండవల్లి రాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాయవరంలో మెయిన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్టూడెంట్ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. పాఠశాల హెచ్ఎం లచ్చిరెడ్డి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలన్నారు. ఎంఈఓ, వై. సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సదుపాయాలను వివరించారు. చల్లా సత్యనారాయణ విద్య ఆవశ్యకతను వివరిస్తూ మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు అతిథులు చేతులు మీదుగా స్టూడెంట్ కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి దేవిశెట్టి చిన్న ,టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు వెలుగుబంట్ల గోపికృష్ణ ,బి దుర్గాప్రసాద్, షేక్ అమీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లను కలిసిన జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) పిల్లి రమేష్




**కాకినాడ జిల్లా :(జగ్గంపేట) విశ్వం వాయిస్ న్యూస్ :**
జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) పిల్లి రమేష్ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ వారితో మాట్లాడుతూ 2024- 2025 విద్యా సంవత్సరంలో విద్యార్థులందరికీ బుక్స్, బ్యాగ్స్, యూనిఫామ్స్, షూస్ సకాలంలో అందించి టీచర్స్ ని కూడా పెంచాలని విద్యా ప్రమాణాలు పాటించి ఉత్తీర్ణత శాతం పెంచాలని ఆయన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, మండల విద్యాశాఖ అధికారి రాయి స్వామి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పివి సత్యనారాయణ, శ్రీనివాసు, కూచుమంచి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ బిల్లులు చెల్లించండి



**కరప, విశ్వంవాయిస్ న్యూస్:**
ఉపాధి హామీ వేతనదారులకు బిల్లులు చెల్లించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని దీంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కేఎస్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలపరిధిలోని పాతర్లగడ్డ, గొర్రిపూడి, వలసపాకల, సిరిపురం, జి.భావారం గ్రామాల్లో గురువారం మండల వ్యవసాయ కార్మికసంఘం నాయకులు పి.కృష్ణ, చోడిశెట్టి కృష్ణలతో కల్సి వారు పర్యటించి ఉపాధిహామీ పథకం కూలీలను కల్సి వారిసమస్యలను అడిగితెలుసుకున్నారు. మేనెలలో చేసిన ఉపాధిపనులకు సంబంధించి మూడు వారాల బకాయిలు ఉన్నాయని, గ్రామాల్లో కోడ్ పేరుతో పనులు చెప్పడం లేదని, పనుల్లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఉపాధికూలీలు తమబాధలను తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ పేరు చెప్పి కొన్ని గ్రామాల్లో ఉపాధి పనులకు అనుమతులు రాకపోవడం శోచనీయమన్నారు. చేసినపనులకు వారాల తరబడి వేతనాలు చెల్లించకపోతే కూలీలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జిల్లా అధికారులు స్పందించి వేతనబకాయిలు వెంటనే రిలీజ్ చేయాలని, అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు చేయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, సంఘ నాయకులు కోరారు.

## గత ప్రభుత్వ విధానాలను రద్దుచేసి హమాలీ కూలీల ఉపాధికి భరోసా కల్పించాలి

### రూట్ మార్పు చేసిన మండల లెవెల్ స్టాక్ పాయింట్స్ ను యధావిధిగా కొనసాగించాలి
### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :**
సివిల్ సప్లై హమాలీ కూలీల వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో సుమారు రెండు వారాలుగా తమ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న అధికారులు పట్టించు కోవడం లేదని, కనీసం చర్చలు జరపలేదని,యూనియన్ అధ్యక్షులు తలాటం వీరబాబు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఉదయం కాకినాడలో స్థానిక కలెక్టరేట్లో ఉన్న పౌర సరఫరాల కార్యాలయం వద్ద నిరసన ఆందోళన చేసి అనంతరం డి.ఎం బాల సరస్వతి గారికి యూనియన్ అధ్యక్షులు తలాటం వీరబాబు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన సమ్మె నోటీస్ అందజేయడం జరిగింది. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో సుమారు 15 రోజులుగా హమాలి కూలీల సమస్యల పరిష్కరించాలని 7 మండల లెవెల్ స్టాక్ పాయింట్స్ వద్ద నిరసన ఆందోళన చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని, అందుకనే ఈనెల 15వ తేదీ నుండి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని, 20 తేదీ నుండి పూర్తి స్థాయిలో పనులు నిలుపుదల చేసి సమ్మె బాట పట్టనున్నామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి 20వ తారీకు లోపు మా సమస్యను పరిష్కరించాలని ప్రసాద్ డిమాండ్ కాకినాడ జిల్లాలో ఉన్న 7 మండల లెవెల్ స్టాక్ పాయింట్స్ ను యధావిధిగా కొనసాగించాలని, గొల్లప్రోలు, దివిలి స్టాక్ పాయింట్ మార్పు ఉపసంహరించుకోవాలని, గత ప్రభుత్వ విధానాలను రద్దు చేయాలని, రోడ్డు రవాణా చార్జీల కోసం మార్పు చేసిన రూట్ మ్యాప్ ను తక్షణమే రద్దుచేసి హమాలి కూలీల ఉపాధికు భరోసా కల్పించి వారిని ఆదుకోవాలని ప్రసాద్ అన్నారు. మండల లెవెల్ స్టాక్ పాయింట్స్ ను యధావిధిగా కొనసాగించేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, గణేష్, రామకృష్ణ, శ్రీను, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని బీసీ కులాలు ఒక తాటిపైకి వచ్చి బండారు

### సత్యానందరావును గెలిపించి బీసీల సత్తా చూపించారు
### ఎన్డీఏను గద్దినెక్కించిన ప్రతి బీసీ ఓటర్‌కు కృతజ్ఞతలు



**కొత్తపేట.ఆలమూరు,విశ్వం వాయిస్ న్యూస్ :**
ఎన్డీఏ ప్రభుత్వం గద్దినెక్కించేందుకు సహకరించిన ప్రతి బిసి ఓటరుకు కృతజ్ఞతలని ఆలమూరు మండల బీసీ అగ్రనేతలు అన్నారు. ఆలమూరు మండలం మడికి గ్రామంలో మండల టిడిపి బిసి అధ్యక్షుడు చెల్లుబోయిన సింహాచలం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గ ఉమ్మడి ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావుకు, అమలాపురం ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ కు తమ అమూల్యమైన ఓటును వేసి అఖండ మెజార్టీ కల్పించినందుకు కృతజ్ఞతలని అన్నారు.తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ అని, బీసీలకు గుర్తింపు ఇచ్చింది ఒక్క తెలుగుదేశం పార్టీఅని అందుకు గుర్తింపుగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బిసిల పై ఉన్న ప్రేమతో వాసంశెట్టి సుభాష్ కు చంద్రబాబు నాయుడు తన మంత్రివర్గంలో క్యాబినెట్ హోదాతో మంత్రిని చెయ్యడం శుభపరిణామమని అన్నారు.అలాగే మండలంలోని అన్ని బీసీ కులాలు ఒక తాటిపైకి వచ్చి బండారు సత్యానందరావును గెలిపించి బీసీల సత్తా చూపించారని అన్నారు.రాబోయే రోజుల్లో బీసీలందరూ ఒక మాటపై నిలబడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి సత్తిబాబు గౌడ్,గుత్తుల సూర్య చంద్రరావు,చెల్లుబోయిన శ్రీనివాసు,కేతా రాంబాబు, మామిడిశెట్టి చంటి,వీధి గోపాలకృష్ణ కందిబట్ల రాంబాబు,గుడాల ప్రభాకర రావు,పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.

## అన్న వస్త్ర దానం చేసిన డిప్యూటీ కమిషనర్

### దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు



**కరప,విశ్వం వాయిస్ న్యూస్ :**
గురువారం కరప మండలం నడకుదురులోని జనావళి అనాధ వృద్ధాశ్రమంలో ఉంటున్న 15 మంది వృద్ధులకు అన్నదానం చేశారు.నూతన వస్త్రాలు పంపిణీ చేశారు . అదేవిధంగా వారికి నగదు సాయం చేశారు. వీరిలో పలువురికి పిల్లలు ఉన్నా ఇక్కడ వదిలేయడం పట్ల విచారం వ్యక్తం చేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పలు సత్రాలు నిర్వహిస్తున్నామని, రాజమండ్రిలో ఇలాంటి వారికోసం గౌతమీ జీవ కారుణ్య సంఘం నిర్వహిస్తున్నామని డి సి విజయరాజు తెలిపారు. ఎవరైనా అనాధలు ఉంటే తమను సంప్రదిస్తే వారికి ఆశ్రయం కల్పిస్తామన్నారు.ఈ జనావళి నిర్వాహకుడు శ్యామ్ ను అభినందించారు. వృద్ధులను చిన్నచూపు చూడకూడదని వారిని సమాజ వారసత్వ సంపదగా చూడాలి అన్నారు. విధి వక్రీకరించి వారు ఇక్కడ చేరారని, వారిని దాతలు ఆదుకోవడం ఆనందంగా ఉంది అన్నారు. తమ శాఖకు చెందిన జాయింట్ కమిషనర్, ద్వారకాతిరుమల ఇవో వేంద్ర త్రినాధరావు ప్రతి సంవత్సరం ఇక్కడే దీపావళి నిర్వహించుకోవడం తనకు స్ఫూర్తినిచ్చింది అన్నారు. తాను కూడా తరచూ ఇక్కడ వచ్చి వీరికి సహకారం అందిస్తాను అన్నారు. దాదాపు గంటకు పైగా ఆయన వారితో గడిపారు. పండ్లు అందజేసారు. కార్యక్రమంలో ఆ శాఖ ఇన్స్పెక్టర్ వడ్డీ పనింద్ర కుమార్ ,ఈవోలు చీమలకొండ వెంకటరమణమూర్తి ,వడ్డాది సత్తిబాబు, కే తిరుమల రవితేజ, డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 89వ సారి రక్తదానం చేసిన

### కరప మాజీ సర్పంచ్ తాతీలు




**కరప, విశ్వంవాయిస్ న్యూస్:**
గ్రామ మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు గురువారం 89వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని మరొకసారి చాటుకున్నారు. బిక్కవోలు మండలం బాలవరం గ్రామానికి చెందిన మేడిశెట్టి అమ్ములు బ్రెయిన్ సర్జరీ నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతోంది. సదరు పేషంట్ కు అత్యవసరంగా బ్లడ్ అవసరంకాగా ఆమె బంధువులు కరప మాజీసర్పంచ్ తాతీలును సంప్రదించారు. తాతీలు వెంటనే స్పందించి కాకినాడలోని ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుకు వెళ్లి రక్తదానం చేశారు. తాతీలు ప్రతి మూడు నెలలకొకసారి రక్తదానం చేస్తూ ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ అభయమిస్తున్నారు. ఎవరికి ఎప్పుడు రక్తం అవసరమైనా మాజీ సర్పంచ్ తాతీలుకు ఒకసారి ఫోన్ చేస్తేచాలు తనమిత్రులను సంప్రదించి ఆయా గ్రూపులకు సంబంధించిన రక్తాన్ని సమకూర్చి, ఆదుకుంటున్న తాతీలు ఔదార్యాన్ని పలువురు గ్రామస్తులు అభినందించారు. బ్లడ్ బ్యాంక్ అధికారులు డాక్టర్ బి.శ్రీహరిబాబు, డాక్టర్ జి.లక్ష్మి, ల్యాబ్ టెక్నిషియన్ హరిబాబుల సమక్షంలో అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని 89వ సారి రక్తదానం చేసినట్టు మాజీసర్పంచ్ తాతీలు తెలిపారు.

## ప్రపంచ " రక్త దాన" దిన వేడుకల

### ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించిన "మేడా"



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :**
ఏజెన్సీ టైగర్ కీర్తి.శే.ముత్యాల ముత్యాల రాయుడు మిత్ర మండలి మరియు మేడా మహా మిత్రమండలి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 24 వ తేది శుక్రవారం సాయంత్రం రాజమండ్రి ఆర్యాపురంలో నిర్వహించ తలపెట్టిన ప్రపంచ రక్త దాన దినం కార్యక్రమం ఆహ్వాన పత్రాన్ని పై రెండు మిత్ర మండలి ల గౌరవ సలహాదారు రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపకులు మేడా శ్రీనివాస్ గురువారం సాయంత్రం అర్పిసి ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు.ప్రజల్ని చైతన్య వంతుల్ని చేసే దిశగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకుల్ని మేడా ఈ సందర్భంగా మనసారా అభినందించారు.

## ఆరు నెలల్లో

ఇలా అయితే నెలలోనే వ్యతిరేకత ?

# సూపర్ సిక్స్



అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : సూపర్ సిక్స్ అంటూ టీడీపీ తెగ ఊ దరగొట్టింది. దానినే ఎన్నికల్లో ప్రచారం కూడా చేసుకుంది. జనాలు బాగా నమ్మారు. ముఖ్యంగా మహిళా లోకం అయితే సూపర్ సిక్స్ పథకాలకు పడిపోయారు. వృద్ధులు అయితే నాలుగు వేల పెన్షన్ కి ఫిదా అయ్యారు. వారి ఓట్లు ఎలా వెల్లువలా వచ్చి పడ్డాయో పోలింగ్ రోజున సన్నివేశాలే చెప్పాయి. మండే ఎండలను కూడా తట్టుకుని గంటల కొద్దీ క్యూ లైన్లలో నిలబడి ఓట్లు వేశారు. రాత్రి పొద్దు పోయిన దగ్గర నుంచి తెల్లవారు జాము దాకా పోలింగ్ ఒక స్థాయిలో జరిగింది. ఇదంతా వైసీపీకి అనుకూలం అని అనుకున్నారు. కానీ టీడీపీకే ఫేవర్ అయింది. కూటమి బంపర్ విక్టరీ కొట్టింది. మొత్తం మీద చంద్రబాబు ఏపీలో నాలుగో సారి అధికారంలోకి వచ్చారు. ఆయన ఎన్నికల్లో చెప్పినట్లుగా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్లుగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తప్పకుండా నెరవేర్చాలి. అది కూడా ఏ మాత్రం ఆలస్యం చేయకుండా గద్దెనెక్కిన వెంటనే చేయాల్సి ఉంది. జనాలు కూడా వాటి కోసమే ఎదురు చూస్తున్నారు. ఈ సూపర్ సిక్స్ పథకాల గురించి మాట్లాడుకుంటే అందులో మొదటిది తల్లికి వందనం, ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇరవై వేలు వంతున చదువు కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక సాయమే ఈ పథకం. విద్యా సంవత్సరం మొదలైంది కాబట్టి చాలా ఖర్చులు ఉంటాయి.దాంతో ఈ పథకం గురించే ఆలోచిస్తున్నారు తల్లులు. అలాగే 18 ఏళ్ళు నిండిన ప్రతీ మహిళకూ నెలకు 1500 ఆర్థిక సాయం చేసే మరో పథకం ఉంది. అంటే ఏడాదికి 18 వేలు అన్న మాట. ఇది కూడా అమలు చేస్తే ఆ నిధులు అందుకోవాలని ఆశ పడుతున్నారు. అలాగే ప్రతీ ఇంటికీ మూడు గ్యాస్ సిలిండర్లు ఏడాదిలో ఉచితంగా ఇవ్వడం. ఈ పథకం కూడా పాపులర్ అయింది. మహిళలు అందరికీ ఉచిత బస్సు ప్రయాణం. దీని కోసం అయితే చాలా ఆశగా చూస్తున్నారు. అలాగే రైతులకు భరోసా సాయం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయలు ఇవ్వడం. ఏటా నాలుగు లక్షల ఉద్యోగాలు. అది కాకపోతే ప్రతీ నెలా మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలి. ఇక వృద్ధుల సామాజిక పెన్షన్ నాలుగు వేలకు పెంచడం, అలాగే దివ్యాంగుల పెన్షన్ ఆరు వేల రూపాయలకు పెంచడం, బీసీలకు యాభై ఏళ్ళకే పెన్షన్ ఇవ్వడం ఇలా చాలా ఉన్నాయి. ఇవన్నీ ఎంతో ఆర్థిక భారంతో కూడుకున్నవి. మరి వీటిని ఆరు నెలల టైం బాండ్ ప్రోగ్రాం పెట్టుకుని అమలు చేయడానికి టీడీపీ కూటమి ప్రభుత్వం చూస్తోంది. అయితే అంతవరకూ జనాలు ఆగుతారా అన్నదే ఇక్కడ ప్రశ్న. తెలంగాణాలోనే చూసుకుంటే అసెంబ్లీ ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికలకు మధ్య ఫలితాల్లో తేడా వచ్చింది. రైతులకు రుణ మాఫీ చేయలేదని ఆరోపిస్తూ బీజేపీ రాజకీయంగా లాభపడింది. అలాగే కర్నాటకలో ఉచిత పథకాలు హామీలు అమలు కాలేదనే అక్కడ కాంగ్రెస్ కి 7 ఎంపీ సీట్లే జనాలు ఇచ్చారు. ఈ విధంగా చూస్తే జనాల కరుణా కోపం రెండూ పక్కనే ఉంటాయి. ప్రజలు ఆశపోతులని అనుకోవచ్చు. అదే ఆశను ఆరాటాన్ని నాయకులు ఓట్ల రూపంలో మార్చుకుని అధికారం పొందినపుడు ప్రజల ఆశలకూ అర్థాలు ఉండవా అన్న చర్చ అయితే సాగుతోంది. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు వీలు అయినంత తొందరగా సూపర్ సిక్స్ పథకాలను అమలులో పెట్టకపోతే అది టీడీపీ కూటమికే చేటు అని అంటున్నారు. అధికారం పోయి ప్రతిపక్షంలోకి వచ్చిన వైసీపీ ఊరుకోదు. పైగా తాము చెప్పిన నవరత్నాలు అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే అమలు చేశామని చెప్పుకోవడానికి ట్రాక్ రికార్డు ఆ పార్టీకి ఉంది.

## హెల్త్ వాయిస్

### మామిడి కాయలతోనే కాదు..

## మామిడి విత్తనాలు తిన్నా ఆరోగ్యమే..!



పండ్ల రారాజు మామిడి గురించి ఎంత చెప్పినా తక్కువే. రుచిలోనూ, ఆరోగ్యాన్ని చేకూర్చడంలోనూ మామిడికి తిరుగులేదు. అయితే అందరూ మామిడి కాయను తిని అందులో ఉండే విత్తనాలు పడేస్తుంటారు. అయితే మామిడి కాయతోనే కాదండోయ్.. మామిడి విత్తనాలు తిన్నా ఆరోగ్యానికి బోలెడు ప్రయోజనాలు కలుగుతాయట. ఇంతకీ మామిడి విత్తనాలు తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో.. వీటిని ఆహారంలో ఎలా తీసుకోవచ్చో తెలుసుకుంటే..

**ప్రయోజనాలు :** మామిడి గింజలు ఫినోలిక్ సమ్మేళనాలుగా పిలువబడే యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవటానికి, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు ఆరోగ్యకరమైన, మెరిసే చర్మానికి కూడా దోహదం చేస్తాయి. మామిడి గింజలలో విటమిన్ సి తో పాటూ ఇతర పోషకాలు ఉంటాయి. ఇవి బలమైన రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. ఆహారంలో మామిడి గింజలను చేర్చుకోవడం వల్ల ఇన్ఫెక్షన్‌లను దూరం చేయడంలో, ముఖ్యంగా ఫ్లూ సీజన్‌లో అనారోగ్యాలను దూరం చేసుకోవడంలో సహాయపడతాయి. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థకు ఫైబర్ చాలా అవసరం. మామిడి గింజలలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. మామిడి గింజలను తీసుకోవడం వల్ల సాధారణ ప్రేగు కదలికలు మెరుగవుతాయి. మలబద్ధకాన్ని నివారించవచ్చు. ఇది మొత్తం జీర్ణ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. క్యాలరీలు ఎక్కువగా ఉన్నప్పటికీ మామిడి గింజలు బరువు నిర్వహణలో సహాయపడతాయి. వీటిలో ఉండే ఫైబర్ కంటెంట్ ఎక్కువ కాలం కడుపు నిండిన ఫీల్ ఇస్తుంది. అతిగా తినే పరిస్థితిని తగ్గిస్తుంది. అంతేకాదు ఇవి జీవక్రియను పెంచడంలో సహాయపడే కొన్ని సమ్మేళనాలను కలిగి ఉంటాయి.

**ఎలా తినవచ్చంటే :** మామిడి గింజలను స్మూతీస్ లోనూ, రోస్ట్ లలోనూ, స్నాక్స్ లలోనూ తీసుకోవచ్చు. అంతేకాదు మామిడి గింజలను ఉడికించి టీలా కూడా తీసుకోవచ్చు. మామిడి గింజలను పొడి చేసి వాటిని రోటీలు, కేకులు, బ్రెడ్ వంటి వాటి తయారీలోనూ వినియోగించవచ్చు. కూరలు చిక్కదనం రావడానికి. సూపుల చిక్కదనం కోసం కూడా మామిడి గింజలను ఉపయోగించవచ్చు. మరొక విషయం ఏమిటంటే.. మామిడి గింజలలో బయోటిన్ సమృద్ధిగా ఉంటుంది.

### సైనస్ సమస్యను దారుణంగా పెంచే

## నాలుగు కామన్ మిస్టేక్స్ ఇవే..!



సైనస్ ఇన్ఫెక్షన్లు ఫ్లూ, జలుబు వంటి అంతర్లీన అనారోగ్యాల ద్వారా తరచుగా వస్తుంటాయి. ఇవి సాధారణంగా ఒక వారం లేదా అంతకుముందే తగ్గిపోయినప్పటికీ కొంతమందికి సైనస్ సమస్యలు చాలారోజుల పాటూ ఉంటాయి. ఇలా ఉంటే దీర్ఘకాలిక సైనసైటిస్ ఉందని అర్థం. ఇలాంటి పరిస్థితి ఉంటే మాత్రం సైనస్ నిపుణుడిని తక్షణమే సంప్రదించడం అత్యవసరం. సైనస్ సమస్య ఉన్నవారిలో ఈ సమస్యను మరింత దారుణంగా మార్చే సాధారణ మిస్టేక్స్ కొన్ని ఉన్నాయి. అవేంటో తెలుసుకుని వాటికి తగిన చర్యలు తీసుకోవడం వల్ల సైనస్ సమస్య ప్రభావాన్నిచాలా వరకు తగ్గించవచ్చు.

**సైనస్ ఇన్ఫెక్షన్లను తీవ్రతరం చేసే సాధారణ తప్పులు :** హ్యూమిడిఫైయర్ ఉపయోగించకపోవడం.. గాలి పొడిగా మారినప్పుడు చలి కాలంలో సైనస్ ఇన్ఫెక్షన్లు ఎక్కువ అవుతాయి. శీతాకాలపు చలి, పొడి పరిస్థితులు చర్మాన్ని ప్రభావితం చేయడమే కాకుండా నాసికా రంధ్రాలు పొడిబారడానికి దారితీస్తుంది. దీనిని పరిష్కరించడానికి గాలికి తేమను జోడించడం అవసరం. దీనికోసం హ్యూమిడిఫైయర్ లేదా ఆవిరి పట్టడం వంటివి చేయాలి. ఇది సైనస్‌లు ఎక్కువ పొడిగా, చికాకుగా మారకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

**నాసల్ స్ప్రే ఎక్కువ వినియోగించడం :** చాలామంది మూసుకుపోయిన ముక్కులనుండి ఉపశమనం పొందడానికి నాసల్ స్ప్రేలు ఉపయోగిస్తారు. ఇవి సైనస్ ఇన్ఫెక్షన్ ఒత్తిడి నుండి తాత్కాలిక ఉపశమనాన్ని అందిస్తాయి. ఎక్కువరోజులు అవగాహన లేకుండా తక్షణమే రిలీఫ్ లభిస్తోంది కదా అని వాటిని ఎక్కువ ఉపయోగిస్తే.. ప్రతికూల ప్రభావాలు తప్పవు. ఈ స్ప్రేలలోని ప్రధాన రసాయనం సైనస్ ఇన్ఫెక్షన్‌లను మరింత తీవ్రతరం చేయడానికి దోహదం చేస్తుంది. సైనస్ ఇన్ఫెక్షన్ ఒక వారం దాటితే దాన్ని తగ్గించుకోవడానికి నిపుణుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

**నిద్ర లేకపోవడం :** పుష్కలమైన నిద్ర మొత్తం శరీర ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ముఖ్యంగా సైనస్ ఇన్ఫెక్షన్‌తో ఇబ్బంది పడుతున్నప్పుడు కనీసం ఎనిమిది గంటల నిద్ర ఉండేలా చూసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ ఇన్‌ఫెక్షన్‌కి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో సపోర్ట్ ఇస్తుంది. అంతేకాకుండా పగటిపూట విశ్రాంతి తీసుకోవడం, శక్తిని ఆదా చేయడం సైనస్ ఇన్ఫెక్షన్ల నుండి త్వరగా కోలుకోవడానికి సహాయపడుతుంది.

**హైడ్రేటెడ్ గా ఉండకపోవడం :** సైనస్ ఇన్ఫెక్షన్‌తో ఇబ్బంది పడేటప్పుడు బాగా హైడ్రేటెడ్‌గా ఉండటం చాలా ముఖ్యం. నీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల శ్లేష్మం ఉత్పత్తికి తోడ్పడుతుంది. శ్లేష్మం సన్నగా, సులభంగా బయటకు వెళ్లేలా చేయడంలో సహాయపడుతుంది. సైనస్ ఇన్ఫెక్షన్ సమయంలో సరైన ఆర్ద్రీకరణ రద్దీని తగ్గించడానికి, మెరుగైన శ్వాసను సులభతరం చేయడానికి దోహదం చేస్తుంది.

### ఉద్యోగులను మిలియనీర్స్‌గా

## మార్చిన యజమాని



తమ దగ్గర పనిచేసే ఉద్యోగుల పట్ల కొందరు యజమానులు ఉదారంగా వ్యవహరిస్తారు. బోనస్‌లు, గిఫ్ట్ ఇచ్చి వాళ్లను సంతోష పడుతుంటారు. అయితే మరికొందరు యజమానులు మాత్రం తమతో పాటు ఉద్యోగులు కూడా ఎదగేలా మార్గాన్ని సెట్ చేస్తూ, వాళ్లని ప్రోత్సహిస్తూ ఉంటారు. అలా తన సిబ్బందిలో ఎంతోమందిని లక్షాధికారులు చేసిన ఓ యజమాని గురించి తెలుసుకుందాం. 1999లో తన ఆడియో స్ట్రీమింగ్ సర్వీస్ ను 5.7 బిలియన్ డాలర్లకు యాహుకు విక్రయించినట్లు అమెరికన్ బిజినెస్ మ్యాన్ మరియు షార్క్ ట్యాంక్ జడ్జ్ మార్క్ క్యూబన్ గుర్తుచేశారు. తద్వారా తన 300 మంది ఉద్యోగులను లక్షాధికారులుగా మార్చినట్లు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా పోస్టులో వివరాలను పంచుకున్నారు. తన కంపెనీలను విక్రయించే ముందు ఉద్యోగుల కోసం కొంత భాగాన్ని పక్కనపెట్టే అలవాటు తనకు ఉందని చెప్పారు. తాను విక్రయించిన ప్రతి కంపెనీకి సంబంధించి అందులో ఏడాదికిపైగా పనిచేసిన ఉద్యోగులకు మంచి బోనస్‌లు ఇచ్చినట్లు తెలిపారు. బ్రాడ్ కాస్ట్ డాట్ కాం విక్రయ సమయంలోను మొత్తం 330 మంది సిబ్బంది 300 మందికి మిలియన్ల కొద్దీ పంచి ఇచ్చినట్లు వివరించారు. %ఎఱ% నెట్ డీల్ అంతపెద్దది కానప్పటికీ అందులోనూ 20 శాతం వెచ్చించినట్లు చెప్పారు. మావ్స్ నుంచి పూర్తిగా వైదొలగనప్పటికీ 35 మిలియన్ డాలర్లను ఉద్యోగులకు చెల్లించినట్లు వెల్లడించారు. సాఫ్ట్‌వేర్ కంపెనీ మైక్రోసొల్యూషన్స్ క్యూబన్ మొదటి కంపెనీ. 1990లో 6 మిలియన్ డాలర్లకు దానిని కంప్యూసర్వ్ అనే సంస్థకు విక్రయించారు. దానిలో 20 శాతాన్ని తన 80 మంది ఉద్యోగులకు 15 వేల డాలర్లు చొప్పున పంచి ఇచ్చారు. ఇదంతా సరదా కోసమే చేసినట్లు క్యూబన్ తెలిపారు. అంతా ఓ కలగా జరిగిపోయినట్లు చెప్పారు. కాగా 5.4 బిలియన్ డాలర్ల సంపదతో ఆయన ఫోబ్స్ లిస్టులో కొనసాగుతున్నారు.

## ఓపెన్ ఎఐ 'ఐఫోన్ల'ను నిషేధిస్తాం



బిలియనీర్ ఎలన్ మస్క్ ఆపిల్ కంపెనీకి ఝలక్ ఇచ్చారు. ఐఫోన్ ఫోన్ల ఆపరేటింగ్ సిస్టమ్‌లో ఆపిల్ ఒకవేళ ఓపెన్ఎఐ కృత్రిమ మేధాను నిక్షిప్తం చేస్తే ఆ ఉత్పత్తులను నిషేధిస్తామని టెస్లా, స్పేస్ఎక్స్, ట్విట్టర్ అధినేత ఎలన్ మస్క్ హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్‌వేర్‌ను ఐఫోన్ల ఆపరేటింగ్ సిస్టమ్‌లలోకి చేర్చినట్లయితే ఆ పరికరాలను ఉపయోగించకుండా తన కంపెనీల సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తామన్నారు. సోమవారం జరిగిన ఆపిల్ వార్షిక వరల్డ్‌వైడ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ తర్వాత ఎలన్ మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఐఫోన్లలో ఓపెన్ ఎఐని చేర్చడం భద్రత ఉల్లంఘనేనని.. ఆమోదయోగ్యం కాదని ఎలన్ మస్క్ పేర్కొన్నారు. ఓపెన్ ఎఐ వినియోగదారుల భద్రత, గోప్యతను ఎలా కాపాడగలదని ఎలన్ మస్క్ ఎక్స్‌లో ప్రశ్నించారు. ఐఫోన్ తయారీదారు ఇటీవల 'ఆపిల్ ఇంటెలిజెన్స్' పేరుతో ఎఐని అభివృద్ధి చేసింది. దీన్ని త్వరలోనే అందుబాటులోకి తేనున్నట్లు కూడా ఆపిల్ కంపెనీ వెల్లడించింది.

## బిజినెస్ వాయిస్

### ఎంఎన్‌సీ కంపెనీ

## కొనుగోలు చేసిన కాగ్నిజెంట్

### టర్నోవర్ చూస్తే మతిపోవాల్సిందే




ఈమధ్య టెక్ కంపెనీలు ఇతర సంస్థలను కొనుగోలు చేయడంలో బిజీగా గడుపుతున్నాయి. ఒక పక్కన ఖర్చులు తగ్గించుకునేందుకు లేఆఫ్స్ ఇచ్చి ఉద్యోగులను తొలగిస్తూనే.. మరో పక్కన భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. తాజాగా ప్రముఖ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ ఇదే పని చేసింది. భారీ మొత్తాన్ని వెచ్చించి ఓ కంపెనీని సొంతం చేసుకుంది. ప్రముఖ గ్లోబల్ ఇంజనీరింగ్ కంపెనీ 'బెల్‌కాన్'ను కొనుగోలు చేస్తున్నట్లు ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ ప్రకటించింది. అమెరికాలోని ఓహియో కేంద్రంగా ఈ కంపెనీ పని చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ కొనుగోలుతో తమ పరిధిని మరింత విస్తరిస్తున్నట్లు పేర్కొంది. ఐటీ డిజిటల్ ఇంజనీరింగ్ ప్రాక్టీస్‌ల అప్‌గ్రేడ్‌కు ఈ డీల్ మరింత బూస్ట్ ఇస్తుందని చెప్పింది. దాదాపు 1.3 బిలియన డాలర్లను వెచ్చించి బెల్ కాన్‌ను కాగ్నిజెంట్ సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఒప్పందంలో భాగంగా సదరు కంపెనీ సీఈఓనే ఆ సంస్థకు సారథిగా వ్యవహరిస్తారని సమాచారం. కంపెనీ దాదాపు 60 దేశాల్లో సేవలందిస్తుండగా.. ప్రపంచ వ్యాప్తంగా 10 వేల కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నారు. సంస్థ వార్షిక ఆదాయం 66 వేల కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. పలు అంతర్జాతీయ కంపెనీలు బెల్ కాన్ కు క్లయింట్స్ కావడం గమనార్హం. వాటిలో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా తో పాటు రోల్స్ రాయిస్, బ్లోయింగ్ వంటి ఆటోమొబైల్ మరియు ఏవియేషన్ ఇండస్ట్రీలకు చెందిన కంపెనీలు కూడా ఉన్నాయి. ఇవేకాక జనరల్ మోటార్స్, అమెరికా నేవీ వంటి సంస్థలకు కూడా బెల్ కాన్ సేవలందిస్తోంది.

## రామ్కీ ఇన్‌ఫ్రాకు ఫిక్కీ అవార్డు




రామ్కీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌కు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) అవార్డు దక్కింది. ఫిక్కీ స్మార్ట్ అర్బన్ ఇన్నోవేషన్ అవార్డు 2024లలో "సస్టైయినబుల్ సిటీస్" విభాగంలో ఈ ప్రశంసను పొందినట్లు రామ్కీ ఇన్‌ఫ్రా మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ గుర్తింపు హైదరాబాద్‌లోని జవహర్ నగర్‌లో ఉన్న లీచేట్ శుద్ధి వినూత్న పరిష్కారాలకు గుర్తింపు అని తెలిపింది. దేశంలోని స్మార్ట్ సిటీల మిషన్ కోసం పని చేస్తున్న 98 ఎంట్రీల నుండి గుర్తింపు పొందిన 10 సంస్థలలో రామ్కీ ఒక్కటిగా నిలిచిందని ఆ సంస్థ ఎండి వైఆర్ నాగరాజ పేర్కొన్నారు.

## ఇన్సూరెన్స్ పాలసీదారులకు గుడ్‌న్యూస్

### ఇక కంపెనీల ఆటలకు ఐఆర్‌డిఏ చెక్




కరోనా తర్వాత చాలా మంది దేశంలో కొత్తగా ఇన్సూరెన్స్ పాలసీల కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఇన్సూరెన్స్ పాలసీలకు సంబంధించి ఉపశమనం లభించింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఏ) ఇన్సూరెన్స్ పాలసీలకు సంబంధించిన అనేక నియమాలను సరళీకృతం చేసింది. మారిన రూల్స్ ప్రకారం పాలసీదారులు తమ ఇన్సూరెన్స్ పాలసీని కొన్ని షరతులతో రద్దు చేసుకోవచ్చు. దీనితో పాటు, పాలసీదారులు మిగిలిన బీమా కాలాన్ని కూడా వాపసు తీసుకునేందుకు వెసులుబాటు ఉంటుంది. అదే సమయంలో ఐఆర్‌డిఏ కొత్త నిబంధనల ప్రకారం, ఇప్పుడు సాధారణ బీమా కంపెనీలు కొన్ని అవసరమైన పత్రాల కొరతను కారణంగా చూపుతూ క్లెయిమ్‌లను తిరస్కరించలేవు. బీమా పాలసీలకు సంబంధించిన కొత్త నిబంధనలను వివరిస్తూ ఐఆర్‌డిఏ మాస్టర్ సర్క్యులర్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం పాలసీదారు ఇకపై తమ పాలసీని రద్దు చేస్తే.. దానికి కారణం చెప్పాల్సిన అవసరం లేదు. కస్టమర్ పాలసీని రద్దు చేస్తే బీమా సంస్థ గడువు లేని పాలసీ వ్యవధికి దామాషా ప్రీమియంను తిరిగి చెల్లించాలి. అయితే పాలసీ వ్యవధి ఒక సంవత్సరం పాటు ఉండటం ఈ వ్యవధిలో ఎటువంటి క్లెయిమ్ చేయకపోవడం ముఖ్యం. ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాల వ్యవధి ఉన్న పాలసీలకు సంబంధించి, గడువు ముగియని పాలసీ వ్యవధికి రీఫండ్ ప్రీమియం చెల్లించాలి. సర్క్యులర్ ప్రకారం బీమా సంస్థ మోసం రుజువు ఆధారంగా మాత్రమే పాలసీని రద్దు చేయవచ్చు. దీని కోసం బీమాదారు కనీసం 7 రోజుల నోటీసు ఇవ్వగలరు. సర్క్యులర్ ప్రకారం పత్రాలు లేనప్పుడు క్లెయిమ్‌లను తిరస్కరించకూడదు. ఈ ప్రతిపాదనను ఆమోదించే సమయంలో అవసరమైన పత్రాలను అడగాలి. క్లెయిమ్ సెటిల్‌మెంట్‌కు నేరుగా సంబంధించిన పత్రాలను మాత్రమే సమర్పించమని కస్టమర్‌ని అడగవచ్చు. దీని కింద డ్రైవింగ్ లైసెన్స్, పర్మిట్, ఫిట్‌నెస్, ఎఫ్ఐఆర్, అన్ ట్రేస్డ్ రిపోర్ట్, పోస్టుమార్టం రిపోర్టు తదితర పత్రాలు వస్తాయి. ప్రతి కస్టమర్‌కు కస్టమర్ ఇన్ఫర్మేషన్ షీట్ ఇవ్వాలని సర్క్యులర్ పేర్కొంది. దీని కింద కస్టమర్లు పాలసీ గురించి సాధారణ పదాలలో తెలుసుకోగలుగుతారు. ఇందులో ప్రాథమిక లక్షణాలు వివరించబడతాయి. దీనిలో కవరేజ్ పరిధి, యాడ్-ఆన్‌లు, బీమా మొత్తం ఆధారంగా, బీమా మొత్తం, ప్రత్యేక షరతులు మరియు వారంటీ, క్లెయిమ్ ప్రక్రియ వంటి వివరాలు ఒకేచోట అందుబాటులో ఉండనున్నాయి.



# బికినీలో లేడీ బాడీ బిల్డర్

తైక్వాండో లో ప్రావిణ్యం పొందిన పూజా భలేకర్ రామ్ గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన ఎంటర్ ది గర్ల్ డ్రాగన్ సినిమా ద్వారా పరిచయం అయ్యింది. ఎంటర్ ది గర్ల్ డ్రాగన్ సినిమాతో హిందీ, తెలుగు, తమిళం మరియు మలయాళం ప్రేక్షకులకు చేరువ అయిన మార్షల్ ఆర్ట్స్ ముద్దుగుమ్మ పూజా భలేకర్. ఈ అమ్మడు మోడల్ గానే కాకుండా సుదీర్ఘ కాలంగా మార్షల్ ఆర్ట్స్ ఆర్టిస్టుగా కొనసాగుంది. తైక్వాండో లో ప్రావిణ్యం పొందిన పూజా భలేకర్ రామ్ గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన ఎంటర్ ది గర్ల్ డ్రాగన్ సినిమా ద్వారా పరిచయం అయ్యింది. ఈ సినిమాను 40,000 స్క్రీన్ లలో విడుదల చేసినట్లుగా మేకర్స్ ప్రకటించారు. సినిమాలోని యాక్షన్ సన్నివేశాలకు మంచి స్పందన వచ్చింది. నటిగా మంచి భవిష్యత్తు ఈ అమ్మడికి ఉందని అంతా భావించారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడి ఫోటోలు రెగ్యులర్ గా వైరల్ అవుతున్నాయి. తాజాగా బికినీ తో ఈ అమ్మడు సర్ ప్రైజ్ చేసింది. లేడీ బ్రూస్ లీ అంటూ పవర్ గర్ల్ అంటూ అభిమానులు పిలుచుకుంటున్న పూజా భలేకర్ కి ముందు ముందు కచ్చితంగా మంచి ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి అంటూ ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సినీ వాయిస్ CINEMA

# సెప్టెంబర్ 27న దేవర రిలీజ్




అనుకున్నట్లే అంతా.. దేవర ఆ డేటుకే.. ఇప్పుడు సెప్టెంబర్ 27వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు తాజాగా ప్రకటించారు. పవర్ ఫుల్ పోస్టర్ ను కూడా పోస్ట్ చేశారు మేకర్స్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ పోస్ట్ పోన్.. జూనియర్ ఎన్టీఆర్ దేవర ప్రీ పోన్.. గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో ఇదే చర్చ నడుస్తోంది. పవన్ ఏపీ పాలిటిక్స్ లో బిజీ గా ఉండడంతో ఓజీ లేట్ అవుతుందని, దేవర ఇప్పటికే దాదాపు కంప్లీట్ అయిపోవడంతో ముందే వచ్చేస్తుందని వార్తలు వచ్చాయి. ఇప్పుడు అవే నిజమయ్యాయి. ఓజీ విషయం పక్కన పెడితే.. దేవర పార్ట్ -1 మాత్రం ముందే వచ్చేస్తోంది. మాస్ డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కిస్తున్న ఈ సినిమా.. వాస్తవానికి సమ్మర్ కానుకగా ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల దసరా స్పెషల్ గా అక్టోబర్ 10వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు కొన్ని రోజుల క్రితం అనౌన్స్ చేశారు. ఇప్పుడు సెప్టెంబర్ 27వ తేదీన రిలీజ్ చేయనున్నట్లు తాజాగా ప్రకటించారు. పవర్ ఫుల్ పోస్టర్ ను కూడా పోస్ట్ చేశారు మేకర్స్. దీంతో తారక్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయిపోతున్నారు. మేకర్స్ కు థ్యాంక్స్ చెబుతున్నారు. ఇక మేకర్స్ రిలీజ్ చేసిన కొత్త పోస్టర్ వేరే లెవెల్ లో ఉంది. సముద్రం ఒడ్డున యంగ్ టైగర్ ఎన్టీఆర్ బ్యాక్ పోజులో అదిరిపోయేలా కనిపిస్తున్నారు. శత్రువులను ఊచకోత కోస్తున్నట్లుగా పోస్టర్ ను అద్భుతంగా డిజైన్ చేశారు మేకర్స్. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట ఫుల్ వైరల్ అవుతోంది. అయితే దేవర ప్రీ పోన్ తో పవన్ ఓజీ విడుదల వాయిదా దాదాపు ఖాయమైంది. సెప్టెంబర్ 27న దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ రిలీజ్ చేస్తున్నట్లు ఇటీవల ప్రకటన రాగా.. ఆ మూవీ కూడా పోస్ట్ పోన్ అవ్వనున్నట్లు టాక్. దేవర మూవీ విషయానికి వస్తే.. తీర ప్రాంత నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కిస్తున్నారు కొరటాల శివ. ఆర్ ఆర్ ఆర్ తర్వాత తారక్ నటిస్తున్న చిత్రం కావడంతో పాన్ ఇండియా లెవెల్ లో మంచి హైప్ నెలకొంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ గోవా చుట్టుపక్క ప్రాంతాల్లో జరుగుతోంది. ఇటీవల తన పార్ట్ ను కంప్లీట్ చేసుకున్న తారక్.. హైదరాబాద్ తిరిగొచ్చారు. ఆగస్ట్ ఫస్ట్ వీక్ కల్లా షూటింగ్ కంప్లీట్ చేసి ప్రమోషన్స్ స్టార్ట్ చేయాలనుకుంటున్నారు మేకర్స్. %ూశ్రీంశీ =ఝఠ% - పిక్ టాక్ : నాగిని జీరో సైజ్ అందాల విందు ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా యాక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ లోకి ఈ సినిమాతోనే అడుగుపెడుతోంది అమ్మడు. సైఫ్ అలీ ఖాన్, శృతి మరాఠే, ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి ఫియర్ సాంగ్ రిలీజ్ కాగా.. త్వరలోనే సెకండ్ సింగిల్ కూడా విడుదల అవ్వనున్నట్లు తెలుస్తోంది.



# నాగిని అందాల విందు

ఉత్తరాదిన బుల్లి తెర స్టార్ గా గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ మౌనీ రాయ్. ఈ అమ్మడు నటించిన నాగిన్ తో పాటు ఎన్నో సీరియల్స్ సూపర్ హిట్ అయ్యాయి. ఈమె హిందీలో నటించిన కొన్ని సీరియల్స్ సౌత్ లో కూడా డబ్ అయ్యి టెలికాస్ట్ అవ్వడం వల్ల ఇక్కడ కూడా గుర్తింపు దక్కించుకుంది. ముఖ్యంగా ఈ అమ్మడికి బ్రహ్మాస్త్ర సినిమాలో లేడీ విలన్ గా చేయడం వల్ల పాన్ ఇండియా స్థాయిలో నటిగా మంచి గుర్తింపు దక్కింది అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా ఈ అమ్మడు మళ్లీ బిజీ అయ్యేంతగా ఆ సినిమా స్టార్‌డమ్ తెచ్చింది అనేది కొందరు విశ్లేషకుల మాట. ఈ అమ్మడు సినిమాలు మరియు టీవీ షో లతో మాత్రమే కాకుండా రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడంతో పాటు ఆకట్టుకునే స్కిన్ షో మరియు ఔట్ ఫిట్ అందాల ఫోటో షూట్స్ ను షేర్ చేస్తూ ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు బికినీ షో చేసింది. ఇంతకు ముందే ఈ అమ్మడు చాలా సన్నగా ఉండేది. ఈ మధ్య ఇంకా సన్నగా మారిందా అన్నట్లుగా ఈ ఫోటోలు ఉన్నాయి. ఈ ఫోటోల్లో నాగిని ముద్దుగుమ్మ మౌనీ రాయ్ జీరో సైజ్ అందాలు చూపిస్తూ కవ్విస్తుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయి అందాల ఆరబోత చేస్తున్న మౌనీ రాయ్ నాలుగు పదుల వయసుకు చేరువ అవుతున్నా కూడా పాతికేళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగానే ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అందాల విందు చేయడం కేవలం ఈ అమ్మడికే సాధ్యం అన్నట్టు కొందరు కామెంట్స్ చేస్తున్నారు.


క్రీడా వాయిస్

## న్యూజిలాండ్ ఓటమి..

# సూపర్ 8కు వెస్టిండీస్

**రాణించిన రూథర్‌ఫర్డ్**

**న్యూజిలాండ్‌పై 13పరుగుల తేడాతో గెలుపు**



టి-20 ప్రపంచకప్ సూపర్-8కు ఆతిథ్య వెస్టిండీస్ జట్టు దూసుకెళ్లింది. గ్రూప్-సిలో న్యూజిలాండ్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో వెస్టిండీస్ సూపర్-8లోకి ప్రవేశించగా.. కివీస్ రెండు మ్యాచుల్లో ఓటమితో సూపర్-8కు చేరడం క్లిష్టం చేసుకుంది. తొలుత విండీస్ బ్యాటర్ రూథర్‌ఫర్డ్.. అజేయ అర్ధ సెంచరీకి తోడు పూరన్(17), హెుసైన్(15) బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో విండీస్ జట్టు తొలిగా బ్యాటింగ్‌కు దిగి నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. రూథర్‌ఫోర్డ్ అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. 39బంతుల్లో 68 పరుగులు చేసి విండీస్ నుంచి గట్టెక్కించాడు. అతని ఇన్నింగ్స్‌లో ఆరు సిక్సర్లు , రెండు ఫోర్లు ఉన్నాయి. ఓ దశలో విండీస్ 12.3 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 76 పరుగులు మాత్రమే చేసింది. ఆ దశ రూథర్‌ఫర్డ్ సాహసోపేత ఇన్నింగ్స్ ఆడాడు. విండీస్ జట్టు 112పరుగులకే 9వికెట్ల కష్టాల్లో పడ్డా.. చివరి వికెట్‌కు రూథర్ ఫర్డ్%ౌ% పేసర్ మోంటీ(0) సహకారంతో జట్టు స్కోర్‌ను 149పరుగులకు చేర్చాడు. చివరి 12బంతుల్లో 37పరుగులు చేసి జట్టు విండీస్ జట్టు భారీస్కోర్‌కు దోహదపడ్డాడు. అనంతరం 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 136 పరుగులే చేసింది. వెస్టిండీస్ బౌలర్లలో అల్జరీ జోసెఫ్‌కు నాలుగు, మోంటీకి మూడు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రూథర్‌ఫర్డ్‌కు లభించింది.

# అబ్బాయ్.. కోహ్లి, రోహిత్‌ను పడగొట్టాడు

మరి ఇలాంటివారిని ఒకటే మ్యాచ్ లో ఔట్ చేయడం అంటే మాటలా? ఈ స్థాయి ప్రదర్శన చేశాడు ఓ బౌలర్ ప్రస్తుతం ప్రపంచంలో మూడు ఫార్మాట్లలోనూ అత్యుత్తమ బ్యాట్స్ మెన్ ఎవరంటే..? పోనీ టి20ల్లో సూపర్ బ్యాటర్లు ఎవరంటే..? తడుముకోకుండా వచ్చే సమాధానం భారత బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ. ప్రపంచంలోని ఎలాంటి పిచ్ పైనైనా వీరిద్దరూ ప్రమాదకర బ్యాటర్లు. టెక్నిక్, దూకుడు కలగలిసిన ఆటగాళ్లు. మరి ఇలాంటివారిని ఒకటే మ్యాచ్ లో ఔట్ చేయడం అంటే మాటలా? ఈ స్థాయి ప్రదర్శన చేశాడు ఓ బౌలర్.

సౌరభ్ నేత్రవాల్కర్.. ప్రస్తుతం జరుగుతున్న టి20 ప్రపంచ కప్ లో బాగా వినిపిస్తున్న పేరు. అమెరికా జట్టు ప్రధాన పేసర్ అయిన ఇతడు పాకిస్థాన్ తో మ్యాచ్ లో అద్భుత ప్రదర్శన చేశాడు. సూపర్ ఓవర్ లోనూ ఆ జట్టును కట్టడి చేసి అమెరికా చరిత్రాత్మక గెలుపులో భాగమయ్యాడు. దీంతోనే సౌరభ్ గురించి చర్చ జరుగుతోంది. ఇంతకూ ఎవరితడు? అనే వెదుకులాట మొదలైంది.

**దెబ్బకొట్టేవాడే :** బుధవారం మ్యాచ్ లో కోహ్లి, రోహిత్ లను వెంటవెంటనే ఔట్ చేశాడు సౌరభ నేత్రవాల్కర్. అసలే బౌలర్లకు సహకరిస్తున్న పిచ్ పై అతడి బౌలింగ్ తీరు చూసి.. మ్యాచ్ చేజారుతుందేమో? అనిపించింది. కోహ్లిలాంటి బ్యాటర్ ను గోల్డెన్ డక్ గా పెవిలియన్ పంపడం అంటే మాటలు కాదు.. ఇక రోహిత్ కు మొదట ఆఫ్ స్టంప్ బయటకు కొన్ని బంతులేసి, అనూహ్యంగా మరో బంతిని లోపలకు వేసి ఔట్ చేశాడు. 130 కిలోమీటర్లకు మించని వేగంతోనే నేత్రవాల్కర్ రాణిస్తున్నాడు.

ముంబైలో పుట్టి 2010 అండర్-19 టి20 ప్రపంచ కప్ లో భారత్ కు ప్రాతినిధ్య వహించాడు సౌరభ్ నేత్రవాల్కర్. అప్పటి




జట్టులోని ఇతడి సహచరులైన కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, సందీప్ శర్మ తదితరులు టీమిండియాకు ప్రాతినిధ్యం వహించారు. కానీ, నేత్రవాల్కర్ మాత్రం తన భవిష్యత్ తెలిసి.. అమెరికా వెళ్లిపోయాడు. కార్నెల్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ పీజీ చేశాడు. ఒరాకిల్ లో సీనియర్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తూనే క్రికెట్ లో కొనసాగాడు. ఫలితంగా అమెరికా జాతీయ జట్టుకు ఎంపికయ్యాడు. ఐసీసీ నిబంధనల ప్రకారం ఒక క్రికెటర్ వేరొక దేశం తరఫున ఆడాలంటే ఆ దేశంలో ఏడేళ్లు నివసించి ఉండాలనే నిబంధనను కాస్త సడలించారు. దీంతో నేత్రవాల్కర్ కు అమెరికా తరఫున ఆడే చాన్స్ దొరికింది.

**ఒకప్పుడు రోహిత్ ఆడి :** నేత్రవాల్కర్ ముంబైకు చెందినవాడు. ఈ లెక్కన చూస్తే టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో ఏదో ఒక దశలో కలిసి ఆడి ఉంటాడు. కోహ్లిని కూడా ఎదుర్కొని ఉంటాడు. కాగా, నేత్రవాల్కర్ ను బుధవారం మ్యాచ్ కు ముందు కామెంటేటర్లు హర్భజన్ సింగ్, నవజ్యోత్ సిద్ధూ ఇంటర్వ్యూ చేశారు. పుట్టిన గడ్డ భారత్ పై ఎప్పటికీ మమకారం ఉంటుందని అతడు చెప్పడం ఈ సందర్భంగా గమనార్హం.

# నసావు క్రికెట్ స్టేడియం కూల్చివేత మొదలు



అమెరికా లోని నసావు కౌంటీ ఇంటర్నే షనల్ క్రికెట్ స్టేడియాన్ని తొలగించారు. ఈ టోర్నీ కోసం న్యూయార్క్‌లో నసా వు కౌంటీ క్రికెట్ గ్రౌండ్‌ను ఆగమేఘాల మీద నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్‌లన్నీ ముగియడంతో ఈ మైదానాన్ని తీసేశారు. ఆ స్టేడియాన్ని క్లీన్ చేసేందుకు కసరత్తులు సిద్ధం అయ్యాయి. బుధవారం అమెరికాతో భారత్ ఆడిన మ్యాచే ఆ వేదికలో చివరిది. ఈ పాక్షిక స్టేడియాన్ని క్రమంగా తొలగించనున్నారు. కేవలం వంద రోజుల వ్యవధిలోనే నసావు స్టేడియాన్ని నిర్మించారు. అయితే ఈ పిచ్‌పై ఆడిన అన్ని జట్లు తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. అనూహ్యమైన బౌన్స్ ఉన్న ఈ స్టేడియంలో బౌలర్లే పైచేయి సాధించారు. బ్యాటర్లకు పరుగులు తీయడం కష్టం అయ్యింది. మైదానంలో ఉన్న పచ్చికను అడిలైడ్‌ను తీసుకువచ్చి ఇక్కడ పరిచారు. లాంగ్ ఐలాండ్‌లో ఉన్న ఈసన్‌ఓవర్ పార్కులో ఈ స్టేడియాన్ని నిర్మించిన విషయం తెలిసిందే. పది రకాల డ్రాప్ ఇన్ పిచ్‌లతో ఇక్కడ మైదానాన్ని నింపేశారు. దీంట్లో నాలుగు గ్రౌండ్లు ప్రధానమైనవి కాగా, ఆరు శిక్షణ కోసం వాడారు. బుధవారం మ్యాచ్ తర్వాత క్రమ పద్ధతిలో నసావు స్టేడియాన్ని తొలగించనున్నారు. మైదానం నుంచి తీసిన పచ్చిక లాస్ వెగాస్‌కు తరలించనున్నారు. ఆరు వారాల వ్యవధిలో నసావు స్టేడియాన్ని పూర్తిగా నిర్మూలిస్తారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com